కర్నూలు । నంద్యాల
వార్త
12 జూలై 2025 శనివారం పేజీలు 4

## శ్రీశైలం జలాశయం నుండి గంగమ్మ పరుగులు



**శ్రీశైలంప్రాజెక్టు, జులై11, ప్రభాతవార్త**

శ్రీశైలం జలాశయం నుండి గంగమ్మ దిగువకు పరుగులిడుతుంది. నీటి చేరికలు యధావిధిగా వచ్చిచేరుతుండడంతో ఇంజనీర్లు నీటి తరలింపు కొనసాగించడం జరుగుతుంది. శ్రీశైలం ఇంంజనీర్లు వచ్చి చేరుతున్న వదర నీటిని గమనిస్తూ గరిష్టస్థాయి నీటిమట్టంను ఉంచుతూ సామర ్ధ్యంకు మించి వచ్చేనీటిని వదులుతున్నారు. గంగమ్మ రివ్వున ఎగిసిపడుతూ ఉంటే అ సుందర దృష ్యం చూసేందుకు యాత్రికులు శ్రీశైలంకు తరలివస్తున్నారు. సందడి చేస్తున్న యాత్రికులు సుందర దృష్యాలను తమ వెంట ఉన్న చరవాణిలో బందీస్తున్నారు. గంగమ్మ పొంగు నురగలతో సాగిపోతుంది నాగార్జునుడి చెంతకు. రిజర్వయర్ నుండి 3 క్రస్ట్‌గేట్ల గుండా నీటి విడుదల కొనసాగుతుంది. ఒక్కోక్క గేటు 10 అడుగల ఎత్తుమేరకు ఉంచి దిగువకు స్పిల్‌వే గుండా 81,333 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే శుక్రవారం సాయంత్రం 3 గంటల సమయానికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం 882.90 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 203.8904 టియంసిలుగా ఉది. ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల నుండి స్పిల్‌వే గుండా 67,250 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి గుండా 30,361 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 51,402 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది. కాగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 32,220 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా ఎడమగట్టు విధ్యుత్ కే ంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 35,315క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.

## కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుంది..

**: రాష్ట్ర మంత్రి టి.జి భరత్**




**కర్నూల్ హాస్పిటల్ జూలై 11 ప్రభాతవార్త :**
రానున్న రోజుల్లో కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన మై సిటీ మై రోల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధాన మిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్స హించేందుకు ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. కర్నూలు విద్యార్థులు అనంతపురంలో ఏర్పాటుచేసే ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికనోడ్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలు వచ్చి రానున్న రోజుల్లో కర్నూలు ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక ప్రజలు నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదన్నారు. పార్కింగ్, ఆక్రమణల విషయంలో విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# వర్గ పోరు.. వివాదాలు..!

- కర్నూలు మున్సిపాలిటీలో శృతిమించుతున్న విభేదాలు
- గత కమిషనర్ ను 9 నెలలకే సాగనంపిన వైనం..?
- కొత్త కమిషనర్ చాకచక్యంతో వ్యవహరించేనా.. ?
- కర్నూలు అభివృద్ధి పుంజుకునేనా..?




**కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి కుంటుపడిందని.. రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి.. తమ పరిధిలో అభివృద్ధి పనులు చేయట్లేదని కొందరు నాయకులు ఫిర్యాదు చేశారు.. పాలకవర్గంలో కూటమి.. వైసిపి అభ్యర్థులే.. కాక మాజీ ఎమ్మెల్యే వర్గం.. తాజా ఎమ్మెల్యే వర్గం.. మరో ఎమ్మెల్యే వర్గం.. అంటూ వర్గాలు ఉన్నాయి. అధికారులు సైతం తామేమి తక్కువ కాదంటూ వర్గాలకు తెర తీశారు. దీంతో కార్పొరేషన్ లో అభివృద్ధి నత్తనడకన సాగుతోంది.**

కర్నూలు, జూలై 11, ప్రభాతవార్త :
కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ శాయశక్తుల కృషి చేస్తున్నారు. సమీక్షలు.. సమావేశాలు నిర్వహించి కార్పొరేషన్ ను అభివృద్ధి చేయాలని చూస్తున్నారు. అయితే ఆయన శ్రమ వృధా అవుతోంది. అందుకు కారణం మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న వర్గ పోరే కారణమనే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న వార్డులలో కూటమి కార్పొరేటర్లు, వైసిపి కార్పొరేటర్లు ఉన్నారు. అందులోనూ మాజీ ఎమ్మెల్యే వర్గం అంటూ మరో వర్గం ఉంది. అంతేగాక మున్సిపల్ కార్పొరేషన్ లో భాగమైన పాణ్యం నియోజకవర్గ కార్పొరేటర్లు, కోడుమూరు నియోజకవర్గ కార్పొరేటర్లు కూడా ఉన్నారు. వీరందరి మధ్య సఖ్యత లేకపోవడంతో తరచుగా ఇబ్బంది వస్తున్నాయి. ఒక పని చేయాలనుకుంటే మా ప్రాంతంలో చేయాలంటే .. మా ప్రాంతంలోనే చేయాలని నాయకులు పట్టుబడుతున్నారు. దీంతో ఆ పని ఏ వార్డులో చేయాలో తెలియని అయోమయం ఓవైపు ఉండిపోతుంది. ఇక మంత్రి ఆసక్తి మేరకు ఆయన నియోజకవర్గ పరిధిలో ఆయన అధికారులను వెంటబడి పనులు చేయించుకుంటున్నారు. ఎమ్మెల్యేగా ఆయన బాధ్యత ఆయన నిర్వర్తిస్తున్నారు. అయితే కేవలం కర్నూలు నియోజకవర్గంలోనే పనిచేస్తున్నారని వాదన తలెత్తింది. ఈ వాదనతో కొందరు కార్పొరేటర్లు పాణ్యం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వారు సైతం గత కమిషనర్ రవీంద్రబాబును పిలిపించి తమ నియోజకవర్గ పరిధిలో పనులు చేయాలని సూచించారు. అయితే వారు చెప్పిన పనులు చేయడంలో కమిషనర్ జాప్యం చేయడం తో పాటు విఫలమయ్యారు. కమిషనర్ కర్నూలు నియోజకవర్గ ప్రాంతానికి ఇచ్చిన ప్రాముఖ్యత పాణ్యం నియోజకవర్గ ప్రాంతానికి ఇవ్వలేదనేది బహిరంగ విషయం. ఇది పూర్తిగా కేవలం అధికారుల వైఫల్యం. దీంతో ఆ నాయకులు కమిషనర్ పనితీరు లో తమ నియోజకవర్గం పట్ల చిన్నచూపు ఉందని భావించారు. ఆ మేరకు వారు రాష్ట్ర ప్రభుత్వానికి కమిషనర్ పనితీరుపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. పాణ్యం నియోజకవర్గ పరిధిలోని 16 వార్డులలో అభివృద్ధి జరగాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత గట్టిగా పట్టుబట్టారు. ఆ మేరకు అధికారులకు సైతం తరచుగా చెప్పేవారు. అయినప్పటికీ అధికారులు ఆమె మాట పెడచెవిన పెట్టడం విమర్శలకు కారణమైంది. ఇదేక్రమంలో కొందరు కార్పొరేటర్లు కర్నూలు మున్సిపల్ పరిధిని మాత్రమే అధికారులు అభివృద్ధి పరుస్తున్నారని.. పాణ్యం నియోజకవర్గ పరిధిలోని వార్డులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు లేవనెత్తారు. ఇదే విషయంపై మున్సిపల్ అధికారులు పాణ్యం నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేయలేదని బడ్జెట్ లేక కొన్ని పనులు చేయలేకపోయారని చెబుతున్నారు. ఏది ఏమైనా గత కమిషనర్ ఎమ్మెల్యేలు చెప్పిన అభివృద్ధి పనులు చేయడంలో విఫలమయ్యారు. కార్పొరేటర్ల విషయం లోనూ ఆయన కొందరిని నిర్లక్ష్యం చేశారనే వాదన కూడా ఉంది.

• వివరాలు 2లో

## రైళ్లల్లో ఆకస్మిక తనిఖీలు..

**: గంజాయి అక్రమ రవాణాపై నిఘా..**




**కర్నూలు, జూలై 11, ప్రభాతవార్త :**
గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ఈగల్ టీం ఐజి ఆకే రవి కృష్ణ ఉత్తర్వుల మేరకు కర్నూల్ జిల్లాలో రైళ్లల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం కాచిగూడ నుండి గుంటూరు కు కర్నూలు మీదుగా వెళ్లే గుంటూర్ ఎక్స్‌ప్రెస్ రైలు లో ( ట్రైన్ నెంబర్ 17254 ) ని బోగీలను తనిఖీలు చేశారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు , అక్రమరవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలలో ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్, ఈగల్ టీం పోలీసులు, డాగ్స్ స్క్వాడ్ పోలీసులు , రైల్వే ఆర్‌పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.



# జాలిలేని.. మేఘమాల..!

- కష్టాల్లో ఖరీఫ్ సాగు.. నింగి నిండా ఆశల మేఘాలు..
- దోబూచులాడుతున్న మేఘాలు.. - చతికిల పడ్డ రైతు..



**"గుక్కెడు నీటి కోసం జనాలే కాదు..పొలాలు ఎదురు చూస్తున్నాయి.. బీటలు వారిపోతున్నాయి.. నింగినిండా ఆశల మేఘాలు కమ్ముకుంటున్నాయి.. పలకరించి కురువకుండా వెళ్లిపోతున్నాయి.. అన్నదాతలను అంతులేని దు:ఖంలో ముంచేస్తున్నాయి..ఊరిస్తున్న మేఘాలను చూస్తూ జాలిలేని మేఘమాలా కరుణించవా అంటూ వేడుకుంటున్నారు.." "నైరుతి పవనాలపై గంపెడాశలు పెట్టుకున్న అన్నదాతకు ఆక్రందనే మిగిలేలా ఉంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటినా నేటికీ వర్షాలు కురువడం లేదు.. ఫలితంగా సాగుపై రైతులు ఆశలు వదులుకుంటున్నారు. అన్నదాతకు అండగా ఉండేందుకు గతంలో విత్తన సరఫరాలో ఏర్పడిన లోటుపాట్లను సరిచేసి ప్రభుత్వం అవసరం మేరకు విత్తనాలను పంపిణీ చేసింది. కానీ చినుకు లేక రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తు చతికిల పడుతున్నాడు"..**

**కోసిగి, ప్రభాతవార్త :**

ఏటా ఖరీఫ్ సాగులో అన్నదాతలకు నష్టాలే మిగులుతున్నాయి.. వర్షాలు సకాలంలో కురువక, కురిసినా దిగుబడులు ఆశించిన మేర రాకా కన్నీళ్ల సేద్యంగా మారుతోంది..అయినా అన్నదాతలు సాగు విషయంలో మాత్రం వెనుకడుగు వేయడం లేదు..ఈ ఏడాదైనా పంట చేతికి రాకపో తుందానే కొండంత ఆశతో ముందుకు 'సాగు'తున్నారు..ఈ ఏడాది అరకొరగా పడిన వర్షాలతో దుక్కులు, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు వరుణుడి కరుణ కోసం మేఘాల వైపు ఎదురు చూస్తున్నారు.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడిచింది. చినుకు జాడ కనిపించడం లేదు.. గత వారం రోజుల నుంచి మేఘాలు దట్టంగా ఆవరిస్తున్నా నీటిబొట్టు కురవడం లేదు..అంతేకాక మబ్బులు రైతన్నను మభ్యపెడుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా నీటి వనరులు పూర్తిగా అడుగంటాయి. చెరువులు, బోర్ల కింద చేసిన సాగు గణనీయంగా తగ్గిపోయింది. ఈ ఏడాదైనా వర్షాలు కురువకపోతాయా.. మరలా మంచిరోజులు రాకపోతాయా అన్న ఆశతో ఎదురు చూస్తున్న రైతులలో చినుకు జాడ లేకపోవడంతో సర్వత్రా ఆందోళన మొదలైంది.. వర్షాలు సకాలంలో కురిస్తే చెరువులు, బోర్లలోకి నీరు చేరి భూగర్భ జలాలు వృద్ధి చెందేవి. కానీ ఇంతవరకు ఆ పరిస్థితులు కానరావడం లేదు.. దీంతో రైతన్న చతికిల పడుతున్నాడు..

# చిన్నపాటి వర్షానికి కోతకు గురైన.. జాతీయ రహదారి..!

**- నాశిరకంగా పనులు.. అధికారుల పర్యవేణ లోపం.. ప్రజల్లో తీవ్ర విమర్శలు**

**పాములపాడు రూరల్, జూలై 11, ప్రభాతవార్తః**
340-సి జాతీయ రహదారి కర్నూలు నుండి ఆత్మకూరు జరుగుతున్న పనుల్లో పాములపాడు మండలం కృష్ణారావు పేట, తుమ్మలూరు గ్రామాల వద్ద గురువారం రాత్రి కురిసినవర్షానికి కెసి కెనాల్ పంటకాల్వ కల్వర్టు వద్ద సర్వీసు రోడ్డు కోతకు గురై మట్టికొట్టుకుపోయి రోడ్డు గుంతలు పడింది. నాశిరకం పనులకు నిలువేత్తు నిదర్శనం ఇదే. జాతీయ రహదారి పనులు ప్రారంభించి పనులు పూర్తికాకముందే వేసిన రోడ్లు కూలిపోవడం మళ్లీ దాన్నే వేయడం జరుగుతుంది. ఈసర్వీసు రోడ్డు గత వారం రోజుల కిందట మరమ్మతులు చేశారు. మళ్లి గురువారం రాత్రి కురిసిన వర్షానికి పూర్తిగా మట్టి కొట్టుకుపోయి రోడ్డు అంతా కుంగిపోయింది. పనులు నాశిరకంగా చేస్తు త్వర త్వరగా పనులు చేసుకొని ముగించుకునే క్రమంలో పనులు నిర్వహిస్తున్నారని ప్రజల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాశిరకంగా పనులు చేస్తున్నా జాతీయ రహదారి అధికారులు ఏమాత్రం రోడ్డువైపు చూడకుండా నాణ్యత ప్రమాణాలు పరిశీలించకపోవడంపై ప్రజల్లో విమర్శలు వస్తున్నాయి తుమ్మలూరు వద్ద రోడ్డు కుంగిపోవడంతో బస్సులు సర్వీసు రోడ్డు బంద్ కావడంతో ఫ్లైఓవర్‌పై బస్సులు వెళ్తున్నాయి. దీంతో గ్రామస్థులు విద్యార్థులు కిలోమీటరున్నర నడచాల్సి వస్తుందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యతగా రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతేకాక చిన్నపాటి వర్షానికి కొన్నిచోట్ల జాతీయ రహదారిపై వర్షపునీరు నిలిచిఉండడంతో వాహనాలుదారులు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే పరిస్థితి కూడ ఉంది. వర్షపునీరు వెళ్లె విధంగా రోడ్డు నిర్మించాలి భారీ వర్షం కురిసినప్పటికి జాతీయరహదారిపై చుక్కనీరు నిల్వకుండా పనులు చేయాల్సి ఉంది.



అలాంటిది జాతీయ రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉంది. వీటిపై అధికారులు స్పందించి ప్రజలు వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యతగా రోడ్డు నిరి ్మంచాలని ప్రజలు కోరుతున్నారు.

# మాయ మవుతున్న.. ఈత వనాలు..!

- కల్తీ కల్లె దిక్కు వ్యసన పరులవుతున్న తాగుబోతులు
- రోగాల పాలవుతూ ఆకాల మరణాలు



**కర్నూలు జిల్లాలో కల్తీ కల్లు యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. కల్లు దుకాణాలపై నియంత్రణ , పర్య వేక్షణ లోపించింది. తెలంగాణ లోని హైదరాబాద్ నగరం, మహబూబ్ నగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఇటివల కల్తీ కల్లు సేవించి ఆకాల మరణాలు సంభ వించాయి .హైదరాబాద్ నగరంలోని ఒక కల్లు దుకాణంలో కల్తీకల్లు సేవించి ఇప్పటి వరకు 8 మంది మరణించారు. 30 మంది ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారంటే అక్కడ కల్తీ కల్లు ప్రభావం ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు . ఈ సంఘటన నేపథ్యంలో జిల్లా ఆబ్కారీ శాఖ హడావిడి చేస్తోంది. ఇటువంటి సంఘటనలు ఎక్కడ జరగవనే గ్యారెంటీ లేదు. కల్తీ కల్లు సేవించి అనారోగ్యానికి గురై సంభవిస్తున్న మరణాలు చాలా వరకు వెలుగు చూడటం లేదు. స్వచ్ఛమైన కల్లు తో ఆనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ స్వచ్ఛమైన కల్లు కరవైపోయింది.**



**కర్నూలు, జూలై 11, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఆంధ్ర తో పోల్చితే తెలంగాణాలో ఈ త, తాటి వనాలు అధికంగానే ఉన్నాయి. అక్కడ ఖినీ రఖి తాగే ప్రియులు ఈత, తాటి వనాల వద్ద కు తెల్ల వారక ముందే బారులు తీరుతుంటారు . వనాల్లో సాయంత్రం వరకు నీర, కల్లు విక్రయిస్తుంటారు. అయితే రాయలసీమ, కర్నూలు జిల్లాల్లో ఆ పరిస్థితులు లేవనే చెప్పాలి . జిల్లాలో దాదాపు 400 కల్లుదుకాణాలు న్నాయని అంచనా ఇన్ని షాపులకు స్వచ్ఛమైన కల్లు సరాఫరా అవుతుందంటే నమ్మశక్యం కాదు. జిల్లాలో ఈత, తాటి చెట్లు ఎన్ని ఉన్నాయనే లెక్క లేదు. ఈ వనాలను పెంచుటకు అబ్కారీ, అటవీశాఖలు ఎలాంటి ప్రణాళికలు అమలు చేస్తున్నదాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో సహజ సిద్దంగ ఏర్పడిన ఈత, తాటి వనాలు నానాటికి అంతరించి పోతున్నాయి. రాను రాను ఈ వనాలు పూర్తిగ అంతరించి పోతాయనటంలో ఆశ్చర్యం లేదు ఒకప్పుడు ప్రతి గ్రామంలోనూ ఈత వనములు విరివిగా ఉండేవి. చెరువులు, వాగులు, వంకల దగ్గర ఈత చెట్లు దర్శన మిచ్చేవి. ఈత చెట్లుపై పిచ్చుకలు , ఇతర పక్షులు గూళ్ళు కట్టుకొని కిలకిల రావాలతో, శబ్దాలతో అలరించేవి . వాటి అందాలు, దృశ్యాలు కనువిందు చేసేవి. ఈత చెట్లు ఖి బింగన్నలు రంగు రంగులతో వాలేవి. బింగన్న శబ్దాలు వినసొంపుగా ఉండేవి. విద్యార్థులు, చిన్న పిల్లలు బింగన్నలను పట్టుకొని అగ్గి పెట్టెలో బందించి వాటికి చింత ఆకులను ఆహారంగపెట్టి ఆడుకునేవారు. ముఖ్యంగా వేసవి సెలవుల్లో పిల్లలు వీటితో ఆడుకోని కొద్ది సేపటికి వదలిపెట్టేవారు. అలాగే ఈత పండ్ల కోసం ఉదయాన్నే వనాల దగ్గరికి వెళ్ళి ఈత పండ్లు ఉంటే అక్కడే తినేవారు. పండ్లు అవటానికి ఇంకా సమయం ఉన్న కాయలను వారు. చెట్టుపై నుండి గెలలు కోసుకునే వారు ఈత గెలలను మాలికల్లో మగ్గ పెట్టేవారు ఏరోజుకారోజు ఉదయన్నే పండ్లు అయన వాటిని తెంచుకుని ఇంటిల్లిపాది తినేవారు . ఖిఈత నట్టుఖి రుచికరంగా ఉండేది. అడవివై పుగా స్నేహితులతో కలిసి గొడ్డళ్ళు, కొడవళ్ళు తీసుకుని చెట్లను నరికి అందుకని ఈత నట్టు తింటూ సేద తీరేవారు . ఇప్పుడు ఆ పరిస్థితులు ఎక్కడ ఉన్నాయంటే వెతకాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈత చెట్టు లాగే తాటి చెట్లు కూడా మనిషితో అవినా భావ పరిస్థితులు ఆదినుంచి ఉన్నాయి. తాటికల్లు తోపాటు, వాటి నుంజలు అత్యంత ప్రజాధరణ పొందాయి. వేసవిలో తాటి ముంజలకు బలే గిరాకి ఉంది. వాటి ముంజలు చలువకే కాదు అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయని మండుటెండలను లెక్క చేయక వినియోగదారులు కొనుగోలు చేసేందుకు వస్తుంటారు. వ్యాపారులు సైతం ఎర్రటి ఎండల మంటలకి....

• వివరాలు 2లో

## సుపరిపాలనలో.. తొలి అడుగు

**- దీపం పథకంలో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు**
**- మంత్రి ఎన్‌ఎండి ఫరూక్**

**నంద్యాల, జూలై 11, ప్రభాతవార్త ప్రతినిధిః**
సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పదవ రోజు 36వ వార్డులో వార్డు మారుతి ప్రసాద్ అధ్వర్యంలో నిర్వహించడంజరిగింది. కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్‌లు పాల్గొన్నారు. ఈసందర ్భంగా మంత్రి ఎన్‌ఎండి ఫరూక్‌మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ముఖ ్యమంత్రిగా ఉండగానే దీపం పథకం1.0అని పెట్టి మహిళా మనులు వంటిట్లో పడుతున ్న ఇబ్బందులు గ్యాస్ సిలిండర్ల ద్వారా తీర్చారని మళ్లీ కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీనారా చంద్రబాబునాయుడు గతంలో ఏదైతే సంవత ్సరానికి గ్యాస్‌సిలిండర్ల ఉచితంగా ఇస్తామని చెప్పామో దీపం-2.0 పథకాన్ని అమలుచేస్తున్నామన్నారు. అలాగే ఆగష్టు 15 నుంచి మహిళలకు వారి వారి జిల్లాల్లో ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, పుల్లయ్య, బూత్ కన్వీనర్లు సునీల్‌కుమార్, బాబు, టిడిపి నాయకులు రవి, విజయ్, రూబెన్, ప్రమోద్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతాం..

: స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ..
: డోర్‌టుడోర్ చెత్త సేకరణ వంద శాతం నిర్వహిస్తాం ..
: చెత్తా సేకరణకు 91 ఎలక్ట్రిక్ వాహనాలు



**కర్నూలు, జూలై11, ప్రభాతవార్త;**
నగరంలో అనేక మార్పుచేర్పులకు శ్రీకారం చుట్టి చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని గార్గేయపురం, జొహరపురం ప్రాంతాల్లో డంప్ యార్డులను పరిశీలించారు. అనంతరం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ పి.విశ్వనాథతో కలిసి మున్సిపల్ అధికారులతో సమావేశమయ్యారు. తర్వాత విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ.. కర్నూలును చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతున్నామని, ఆ దిశగా పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెత్తా సేకరణకు 91 ఎలక్ట్రిక్ వాహనాలను టెండర్ పిలిచామని, రెండు మూడు నెలల్లో నగరానికి వస్తాయన్నారు. జొహరపురం, గార్గేయపురం డంప్ యార్డుల్లో లెగసి, సాలిడ్ వెస్టేజ్ మేనేజ్మెంట్ ప్లాంట్లను పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. జొహరపురం డంప్ యార్డులో చెత్త నుండి 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గార్బేజ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టం (జిటియస్) త్వరలో తీసుకోరాబోతున్నామని, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దానికోసం రెండు వాహనాలు మంజూరు చేస్తున్నామని, తద్వారా చెత్తా సేకరణ వాహనాల ప్రయాణం తగ్గించవచ్చని తెలిపారు. నగరంలో నుండి 200220 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని, కర్నూలుతో పాటు పరిసర పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెత్తా నిల్వ లేకుండా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి టెండర్ పిలవడం జరుగుతుందన్నారు. వేస్టేజ్‌తో వచ్చే సంవత్సరం 4 లక్షల టన్నుల ఎరువులను తయారు చేసి 50 మార్కెటింగ్ సంస్థల ద్వారా రైతులకు పంపిణీ చేస్తామన్నారు. వేస్ట్ ఫ్యాకల్టీ, వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణ ప్లాంట్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కర్నూల్ నగరం స్వచ్ఛ సర్వేక్షన్లో మంచి ర్యాంకు సాధించాలని ఆకాంక్షించారు. నూతనంగా తీసుకొచ్చే ఎలక్ట్రిక్ వాహనాల్లో క్లాప్ ఆటో డ్రైవర్లకు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గతంలో జరిగిన అవకతవకలు, అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడే వారికే పార్టీలో సముచిత స్థానం

**ఆస్పరి, జూలై 11,ప్రభాతవార్త:**



పార్టీలో కష్టపడే వారికే సముచిత స్థానం దక్కుతుందని అందులో భాగంగానే ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే సహాకారంతో వైసిపి అనుభంధ విభాగాల పదవులు పొందిన యూత్ వింగ్ మండల అధ్యక్షుడు కాకా ప్రభాకర్,విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు పూల సంజిత్, వాలెంటరీ వింగ్ అధ్యక్షుడు కురువ శివ, డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడు తేవుల శ్రీనువాసులను సన్మానించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహానంది, జిల్లా యూత్ వింగ్ కార్యదర్శి మసాల ప్రకాష్, చిగిలి ఎంపిటిసి రాధాకృష్ణ,దుమ్ము నరసింహులు మాట్లాడుతు పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుంధని, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందని, ఆలూరు నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని, ఇప్పటికైన ప్రభుత్వం స్పంధించి ఆలూరు నియోజకవర్గానికి తగునీరు, సాగునీరు, రోడుప్ల, డ్రైనేజీల సమస్యలను పరిష్కారించాలని లేని పక్షంలో వైసిపి ఆధ్వర్యంలో ఆంధోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. సుదర్శన్, మల్లి, రంజిత్ పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

– పి.కోటకొండలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం – టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్



**దేవనకొండ, జూలై11, ప్రభాతవార్త;**
టీడీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పి.కోటకొండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే పింఛన్ల పెంపు, మూడు గ్యాస్ సిలిండర్‌లు, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. ఈనెల చివరి నాటికి అన్నదాత సుకీభవ, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు, పథకాలను అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలో రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు సీసీ రోడ్లు వేశామన్నారు. ఆలూరు నియోజకవర్గంలో రూ.16 కోట్లతో సీసీ రోడ్లు, ప్రజల కనీస మౌలిక సదుపాయాల కల్పన, గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. అప్రోచ్ రోడ్ల కింద 8 నుంచి 10 కోట్ల మేరకు ప్రతిపాదనలు పంపామని, మండలంలో అధ్వానంగా ఉన్న బేతపల్లి రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు టీడీపీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈదుల దేవరబండ సుభాన్, బడిగింజల రంగన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, వెలమకూరు సర్పంచ్ భాస్కర్, ఆకుల వీరేష్, నీలకంఠగౌడ్, పురుషోత్తంగౌడ్, సిద్ధ, రుద్ర, మహేష్, సతీష్, సుధాకర్, వల్లే వెంకటేష్, ముని, కౌలుట్ల, రామలింగ, చిన్నరాముడు, వెంకటరెడ్డి, చాంద్‌బాషా పాల్గొన్నారు.

## సిబ్బంది తక్కువ ఉన్నందుకు సేవలుఅందించలేకున్నాం

: యూనియన్ నాయకులు బాలునాయక్


**కర్నూల్ హాస్పిటల్, జూలై 11, ప్రభాతవార్త:**



పోస్టుల భర్తీకై హర్షం వ్యక్తం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 43 పోస్టులను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ భర్తీకై ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ శాఖ అధ్యక్షుడు ఎన్ బాలు నాయక్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రభుత్వ సర్వ జన వైద్యశాలలోని యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ బాలు నాయక్ మాట్లాడుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గత సంవత్సర కాలము నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్, జి జి హెచ్ సూపరిండెంట్ తదితరులకు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పలుమార్లు పారామెడికల్ ఓటీ అసిస్టెంట్ ఎంఎన్ఓ ఎఫ్ ఎన్ ఓ పోస్టులు భర్తీ చేయాలని వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఎఫ్ ఎన్ ఓ ఎమ్ ఎన్ ఓ పారామెడికల్ ఓటి అసిస్టెంట్ సిబ్బంది తక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో రోగులకు సేవలు అందించడంలో చాలా ఇబ్బందులు ఎదురు అయ్యేవి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 43 పోస్టులను భర్తీకై నోటిఫికేషన్ విడుదల చేయడానికి హర్షిస్తూ, యూనియన్ సాధించిన విజయంగా మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం ఓ దినపత్రికలో వీరంతా వేలిముద్ర వేసి వెళ్ళిపోతారు అంతే అనే కథనంలో110 మంది వార్డ్ బాయ్స్ ఉన్నారు వీరంతా ఎక్కడ పనిచేస్తున్నారు అంటూ వెలువ రించింది. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఆసుపత్రిలో కేవలం 70 మంది వార్డ్ బాయ్స్ మాత్రమే ఉన్నారు, 110 మంది ఉన్నారన్నది అవాస్తవ అన్నారు. ఉన్న 70 మందిలో కొంతమంది వార్డ్ బాయ్స్ ఇతర ఇతర భాగాల్లో పనిచేస్తున్నారు ఈ కొంతమందిలో ఒక్కొక్కరు మూడు నాలుగు వార్డులు విధులు నిర్వహిస్తూ ఒత్తిడికి గురవుతున్నారని, చాలామంది పనులు చేయలేక అనారోగ్యాలకు గురవుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తప్పుడు కథనాలను ప్రచురించొద్దని ఆయన విన్నవించారు. శాఖ సెక్రెటరీ ఖాజాముద్దీన్ సురేష్ హరిచంద్ర నాయుడు పరశురాముడు నరసింహులు ఉరుకుందయ్యా సుశీలమ్మ సుగుణమ్మ సువర్ణమ్మ నాగేశ్వరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలకు వైద్య పరికరాలు విరాళం

**వెల్దుర్తి, జూలై 11,ప్రభాతవార్త:**



వెల్దుర్తి పట్టణానికి చెందిన షేక్ మహబూబ్ అలీ లాల్ సాఫ్ట్ వేర్ ఉద్యోగి తన తండ్రి పి ఎస్. లాలుబాషా జ్ఞాపకార్థం వెల్దుర్తి సి హె చ్ సి గవర్నమెంట్ వైద్యశాలకు రూ. 40 వేల రూపాయలు విలువ గల ఐసియూ బెడ్, వీల్ చైర్, సక్షన్ మిషన్ ను శుక్రవారం విరాళంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. బాలచంద్రారెడ్డి కు అందించారు. వారు అలీను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రంగస్వామి, సాహిత్య, మిత్రుడు మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మోసాలను ప్రజలకు చెబుతాం

**గోనెగండ్ల, జూలై11, ప్రభాతవార్త :**



ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చి నేటికి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న టీడీపీ బాగోతం ప్రజలకు తెలియజేయాలని మాజీ ఎంపీపీ, మండల వైసీపీ కన్వీనర్ కృష్ణారెడ్డి, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి బందేనవాజ్,బీసీ సెల్ తాలుకా అధ్యక్షుడు మురళినాయుడు అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని వైసీపీ కార్యాలయం నందు మండల స్థాయి విస్తృత సమావేశం మండల కన్వీనర్ అధ్యక్షత జరిగింది. వారు మాట్లాడుతూ ఎన్నికలలో గెలవడం కోసం చంద్రబాబునాయుడు హామీలు ఇచ్చి ఇప్పటి వరకు వాటిని అమలు చేయలేదన్నారు.సుపరిపాలన తొలి అడుగు పేరిట టీడీపీ నాయకులు మన ఇండ్లకువస్తే వారిని నిలదీయాలని కోరారు. ప్రతి గ్రామంలో ఇంటింటి వెళ్లి ప్రజలకు వైసీపీ కార్యకర్తలు తెలిపాలని కోరారు. నాయకులు కాశిరెడ్డి, చికెన్ రాజా, మన్సూర్, బాస్కర్‌రెడ్డి, దొరబాబు, కులుమాల శ్రీనివాసులు, గొవింద్, ఉరుకుందరెడ్డి, నద్దిముల్లా, మాబువలి, రంగారెడ్డి, రాముడు, పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం

– ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్

**ఆదోనిలీగల్, జూలై11, ప్రభాతవార్త;**



ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కర్ణాటక మద్యం అక్రమంగా తరలకుండా ఉక్కుపాదం మోపుతామని ఆదోని ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె. సైదుల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కౌతాళం మండలం తిప్పలదొడ్డిలో అక్రమంగా బైకుపై కర్ణాటక మద్యం తరలిస్తుండగా దాడులు చేయడం జరిగిందన్నారు. ఇందులో 10 బాక్సుల మద్యాన్ని వదిలి చూడి సురేష్ అనే వ్యక్తి పారిపోయాడన్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. బైకును, పది బాక్సుల మద్యాన్ని సీజ్ చేసినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని అమ్మినా, సరఫరా చేసినా అలాంటివారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలకు యూరియా సరఫరా..

– రైతులకు అందుబాటులో యూరియా – ఏఓ ఉషారాణి

**దేవనకొండ, జూలై11, ప్రభాతవార్త;**



రైతులకు అందుబాటులో యూరియా ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏఓ ఉషారాణి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని పి.కోటకొండ రైతు బరోసా కేంద్రానికి 300 బస్తాలు యూరియా, చెల్లిచెలిమల గ్రామానికి 300 బస్తాలు సరఫరా చేయడం జరిగిందన్నారు. కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి పొందాలని సూచించారు. మండలంలో యూరియా కొరత లేదని, కావాల్సిన రైతులకు యూరియాను అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## రైతులకు రుణాలు అందేలా చేస్తాం

**క్రిష్ణగిరి, జూలై11, ప్రభాతవార్త :**



సహకార సొసైటీ నుంచి అర్హత కలిగిన రైతులకు రుణాలు అందేలా చేస్తామని కోయిలకొండ,క్రిష్ణగిరి సొసైటీ ఛైర్మన్లగా బాధ్యతలు స్వీకరించిన చిట్యాల నక్కనాగరాజు,కంభాలపాడు కె.యి శేషాద్రి అన్నారు.శుక్రవారం రోజు సొసైటీ కార్యలయాల్లో సొసైటీ ఛైర్మన్‌గా ప్రమాణం స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు చేసేలా కృషి చేస్తామన్నారు.సొసైటీలను అభివృద్ధి పథంలో నడిపించేలా కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కోయిలకొండ సి.ఇ.ఓ రమేశు,క్రిష్ణగిరి సి.ఇ.ఓ శివన్న,సిబ్బంది పాల్గోన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారవేదికలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలి

– నందికొట్కూరు ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య

**పగిడ్యాల, జూలై 11,ప్రభాతవార్త :**




ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ప్రజల ససమ్యలను సంబందితాధికారులు పరిష్కరించాలనీ ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య అధికారులను ఆదేశించారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నెహ్రూనగర్ -1, సచివాలయంలో ప్రజలసమస్యల పరిష్కారవేదిక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య శుక్రవారం పాల్గొన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా విన్న ఎంఎల్‌ఏ వారి నుండి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి సమస్యలను అడిగితెలుసుకుని పరిశీలించి తక్షణమే స్పందించిన ఆయన శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారవేదికలో ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలు పదేపదే రాకుండా నిర్దేశించిన గడువులోగా సమస్యలను సంబంధితాధికారులు పరిష్కరించాలనీ ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య అదేశించారు.ఈ కార్యక్రమంలోతహాశీల్దార్ శివరాముడు, ఎంపిడిఓ సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ వీరన్న యాదవ్ స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**నెహ్రూనగర్‌లో సుపరిపాలన – తొలిఅడుగు మండలంలోని నెహ్రూనగర్‌లో శుక్రవారం సుపరిపాలన –** తొలిఅడుగు కార్యక్రమంలో ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఎంఎల్‌ఏ కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనపై ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఉచిత గ్యాస్‌సిలిండర్లు , తల్లికివందనం, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి రూ. 15000లు, రూ. 3000లు ఉన్న ఫించన్ రూ. 4000లు పెంచడం సంక్షేమ కార్యక్రమాలు అన్నీ అందుతున్నాయా లేదా అనీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అగస్టు 15నుండి మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకి అన్నదాత సుఖీభవ అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. నందికొట్కూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య వివమరించారు. నెహ్రూనగర్ గ్రామంలో ప్రజలు తమ సమస్యలను ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకెళ్లారు. సిసిరోడ్లు, డ్రైనేజి వీధిలైట్లు సమస్యలు ఉన్నాయి, అదేవిధంగా హౌసింగ్ స్కీం కింద ఇల్లు మంజూరు చేయాలనీ ప్రజలు ఎంఎల్‌ఏ విన్నవించారు. అధికారులు టిడిపి నాయకులు లోకానందరెడ్డి, శ్రీనాథరెడ్డి,ఎంపిటిసి చంద్రమోహన్, వెంకట్రామిరెడ్డి, హేమసుందర్రాజు, పిఏసి గంగన్న, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపితోనే సంక్షేమ పథకాలు

**చాగలమర్రి, జూలై 11, ప్రభాతవార్తః**




తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే ప్రజలు సంక్షేమ పథకాల అందుతాయని మల్లెవేముల గ్రామ ఎస్సీ నాయకుడు ఓబయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని మల్లివేముల గ్రామ ఎస్సీ కాలనీలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమాఅఖీల ప్రియ అదేశాల మేరకు కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు టిడిపి అందించిన సంక్షేమ పథకాలు అందించబోయే సంక్షేమపథకాలకు, ఏడాదిలో సాధించిన పురోగతిని సాధించారు.ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం, దీపం పథకం, పెన్షన్లు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఓబులేసు, హరి, లక్ష్మీ ఓబులేసు, పుల్లయ్య , కళ్యాణ్, నాగేంద్ర పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా నందవరం శ్రీచౌడేశ్వదేవి చీర సారే మహోత్సవం

– ఉత్సహంలో పాల్గొని అమ్మవారికి చీరే సారే సమర్పించిన ఆర్అండ్‌బి శాఖ మంత్రి సతీమణి

**బనగానపల్లె, జూలై 11,ప్రభాతవార్తః**



బనగానపల్లె మండలంలోని ప్రముఖ శ్రీశక్తి స్వరూపి అయిన నందవరం చౌడేశ్వరీమాత చీర సారే మహోత ్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అషాడశుక్రవారం ఉదయం భక్తుల సందడితో మంగళవాయిద్య కోలాటం చెక్కభజనల నడుమ అంగరంగవైభవంగా కన్నులపండువగా జరిగింది. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి, సతీమణి శ్రీమతి ఇందిరమ్మ ఉత్సవంలో పాల్గొని చీరే సారే సమర్పించారు. ముందుగా గ్రామంలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయం నుండి ఊరేగింపుగా బయలుదేరిన ఈమహోత ్సవం 1 గంటకు అమ్మవారి ఆలయం చేరుకొని అమ్మవారికి చీరే సారే సమర్పణతో మహోత్సవం అంగరంగ వైభవంగా ముగిసింది. ఊరేగింపులో కోలాట, చెక్కభజన ప్రదర్శనలు భక్తులకు ఎంతగానో అకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, తమ ఇళ్ళ నుండి అమ్మవారి చీరే సారే తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులయ్యారు. ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఎన్ శ్రీనివాసరెడ్డి ఆలయఅభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డిల ఆధ్యంలో జరిగిన ఈమహోత ్సవంలో పాల్గొన్న భక్తులకు అర్యవైశ్యసత్రం వారు అన్నదాన వితరణ చేశారు.

## వర్గ పోరు.. వివాదాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వారు సైతం కమిషనర్ తో విభేదించేవారు. దీంతో కొన్ని నిర్ణయాలు పాలకమండలి వరకు వెళ్లకుండానే ఆగిపోయేవి. ఎస్ ఈ తో కొన్ని విషయాల్లో విభేదాలు రావడంతో కొన్ని పనులు పెండింగ్ అయినట్లు చర్చ జరుగుతుంది. ఆ ఇద్దరు అధికారుల మధ్య విభేదాలు చాలా పనులపై ప్రభావం చూపించాయి. ఇటు అధికారుల మధ్య వర్గ పోరు అటు కార్పొరేటర్ల ను సంతృప్తి పరచలేక పోవడం, ఎమ్మెల్యేలు చెప్పిన పనులు చేయలేకపోవడం తదితర వివాదాల నేపథ్యంలో గత కమిషనర్ బదిలీ జరిగినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కమిషనర్ గా ఇన్ని రకాల వివాదాలు తన చుట్టూ పెట్టుకోవడం ఆయన వైఫల్యంగా కొందరు చెబుతున్నారు. చివరకు కార్యాలయంలో అధికారుల మధ్యనైనా సఖ్యత పెంపొందించలేకపోయారని కొందరు కార్పొరేటర్లు విమర్శిస్తున్నారు. అంతేగాక కార్పొరేటర్ల విషయంలోనూ తీవ్ర పక్షపాత ధోరణి చూపించారని దుమ్మెత్తి పోస్తున్నారు. వర్గపోరు తోపాటు ఇతర వివాదాలు మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిని అడ్డుకున్నాయని చెప్పవచ్చు. కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ ఇలాంటి వివాదాలకు చెక్ పెట్టగలిగితేనే అభివృద్ధి ముందుకు సాగుతుంది. వివాదాలను వర్గాలను వదిలేసి తన పని తాను చూసుకుంటానంటే.. ఈ వర్గ పోరు వివాదాలు ఆయనను కూడా ఇబ్బంది పెట్టడంతో పాటు.. అభివృద్ధిని ఆటంకపరుస్తాయని చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా కొత్త మునిసిపల్ కమిషనర్ వర్గాలకతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగి అభివృద్ధి పనుల వేగం పెంచుతారా లేదా అనేది ఆసక్తి కరం.

## మాయ మవుతున్న.. ఈత వనాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** శరీరమంతా చెమటలు కక్కుతున్నా లెక్క చేయక వాటి నుంజులను కొట్టి విక్రయిస్తుంటారు. ఇప్పటికైతే తాటి చెట్లకు ప్రమాధం లేదు. తెలంగాణ లో వనాల పెంపుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో ఆ పరిస్థితులు లేవనే చెప్పాలి. తెలంగాణలో గీత కార్మికులు దాదాపు 25వేల మంది కార్మికులు ఉన్నారని అంచన. ఆంధ్రప్రదేశ్ లో గీత కార్మికులు ఎంత మంది ఉన్నారనే లెక్కలేదు అయితే ఆంధ్రా లో గీత కార్మికులకు, గౌడ కులస్థులకు 10 శాతం మద్యం దుకాణాల కేటా యింపులో రిజర్వేషన్ కల్పించింది. దాదాపు 335 దుకాణాలను కేటాయించింది. ఖిప్రమాదకర రసాయనాలతోఖి కల్తీఖి ఒకప్పుడు ఈత, తాటి వనాలు విరివిగా ఉండేవి. కాల క్రమంలో ముఖ్యంగా ఈత వనాలు అంతరించి పోతున్నాయి. ఇందుకు ఆనేక కారణాలున్నాయి. ప్రధానంగా వాగులు, వంకల వెంబడి ఇవి ఎక్కువగ ఉండేవి . అయితే వీటిని కొట్టి వేసి చదును చేసి వ్యవసాయం చేయటం.. రియలెస్టేట్ కోసం కాలువలు, వంకలు ఆక్రమించడం లాంటి కారణాలు ఉన్నాయి. స్వచ్ఛ మైన కల్లు లభ్యత కొరవడింది అక్కడక్కడ లభిస్తున్న కొద్దీ పాటి కల్లులో ప్రమాదకర రసాయనాలు, గుళికలు చెత్త చెదారంతో కల్తీ చేస్తున్నారు. మామూలుగ నీళ్ల కలిపితే తాగుబోతులకు కిక్కు ఇవ్వదని కల్లు వ్యాపారులు కల్లును కల్తీ చేసి, అమ్ము తున్నారు. కల్లులో క్లోరో హైడ్రేట్, డైజీపామ్, అల్ఫాజోలమ్ వంటి రసాయన, గుళికలు మిశ్రమం చేసి విక్రయిస్తున్నారు. కల్తీ కల్లు సేవించి మందు బాబులు ఆనారోగ్యాల పాలవుతున్నారు. నరాల బలహీనత, పేగుళ్ళలో పుండ్లు, శరీరం శరిసి పోవటం, విచక్షణ కోల్పోవటం, పిచ్చి పిచ్చిగ వ్యవహరించటం జరుగుతుంది. అనారోగ్య సమస్యలతో కుటుంబాలకు భారం అవుతున్నారు. వీరిని ఆరోగ్యం బాగ లేక ఆస్పత్రులలో చేర్పితే మందులు సరిగా పని చేయటం లేదు. దీంతో వైద్యులు చేసివేమి లేక ఎక్కువ డోసుల్లో చికిత్స అందిస్తున్నారు. తాటివనాలు ఆదోని డివిజన్లో ఖి పెద్ద తుంబళం, ఆలూరు హోళగుంద మండల పరిధిలో ఉన్నప్పటికి తాటి కల్లు తీసే పరిస్థితి లేదు. గీత కార్మికులు లేరు . మొత్తంగా కల్తీ కల్లుకు ఎప్పుడు తెరపడుతుందో చూడాలి మరీ!

## బాలికలు శక్తి యాప్ గురించి తెలుసుకోవాలి

– డీయస్పీ హేమలత– ఆపద సమయాల్లో శక్తి యాప్ ఉపయోగ పడుతుంది

**ఆదోనిలీగల్, జూలై11, ప్రభాతవార్త;**



బాలికలు శక్తి యాప్ గురించి తెలుసుకోవాలని, ఆపద సమయాల్లో శక్తి యాప్ ఉపయోగ పడుతుందని ఆదోని డీయస్పీ హేమలత తెలిపారు. శుక్రవారం ఆదోని పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శక్తి టీం అవేర్‌నెస్ ప్రోగ్రాంను నిర్వహించారు. విద్యార్థినీల మొబైల్ ఫోన్‌లలో శక్తి యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, మహిళల భద్రత గురించి, చైల్డ్ మ్యారేజ్, ఈవ్‌టీజింగ్ గురించి తెలియజేశారు. సైబర్ క్రైమ్ గురించి తెలియజేశారు. సైబర్ నేరానికి గురైన వారు 112, 181, 1098, 1930 నంబర్లకు కాల్ చేసి సాయం పొంద వచ్చన్నారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**రుద్రవరం, జూలై 11,ప్రభాతవార్తః**



అప్పుల బాధతో తాళలేక మానసిక ఒత్తిడికి గురై రైతు ఆత్మహత్యచేసుకున్న సంఘటన మండలంలోని ముత్తలూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహామ్మద్‌రఫీ తెలిపిన వివరాల మేరకు ముత్తలూరు గ్రామానికి చెందిన నంద్యాల భాస్కర్‌రెడ్డి (48)తనకున్న రెండు ఎకరాల పొలంతో పాటు మరో 19 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వివిధ రకాల పంటలు సాగేచేసే వారన్నారు. పంట దిగుబడులు సరిగా రాకపోవడంతో పంట దిగుబడుల కోసం తీసుకువచ్చిన రుణం రూ.19 లక్షలు అప్పుగా మిగిలాయన్నారు. ఈ అప్పులను తీర్చులేక ఈనెల 10న ఆలమూర్పు గ్రామసమీపంలో ఉన్నటువంటి దొడ్లవాగు సమీపంలో క్రిమిసంహారక మందు తాగారు.ఇది గమనించిన గ్రామస్థులు అతన్ని చికిత్స నిమిత్తం కర్నూలులోని ప్రైవేట్ ఆసుపత్రి కిమ్స్ అసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక భాస్కర్‌రెడ్డి మృతిచెందారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారన్నారు. మృతుని భార్య సుభద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహామ్మద్ తెలిపారు.

## ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

**నందవరం,జూలై 11,ప్రభాతవార్త ః**



18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటు హక్కు కల్పించాలని నందవరం మండల తహాశీల్దార్ కె శ్రీనివాసులు తెలిపారు. శుక్రకారం ఎన్నికల కమిషన్ ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి అదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయం నందు బిఎల్వోలకు శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈసందర ్బంగా ఆయనమాట్లాడుతు ఎన్నికల విధుల్లో బిఎల్ఓల పాత్ర కీలకం అన్నారు. నాల్గవ బ్యాచ్ (50 బిఎల్వోలు) బిఎల్వోలకు శిక్షణ ఇచ్చారు. ఓటర్ల నమోదులో ఫారం-6, 7, 8 తీసుకొని క్షేత్రస్థాయిలో విచారణ చేసి అప్‌డేట్‌చేయాలన్నారు. శిక్షణ తరువాత 30 మార్కులకు అసిస్‌మెంట్ పరీక్ష నిర్వహించి తహాశీల్దార్ చేతులమీదుగా బిఎల్ఓవలకు సర్టిఫికెట్‌లుఅందజేశారు. మండల పరిషత్ అధికారి పుల్లయ్య, నందవరం డిప్యూటి తహాశీల్దార్ శేషిశేఖర్‌రావు, ఎన్నికల డిప్యూటి తహాశీల్దార్ వలి బాష, ఏఎస్ఓ సూర్యప్రకాష్, గ్రామీణ విస్తరణాధికారి సందీప్, డబ్ల్యూఈఏ కరుణాకర్, ఎన్నికల అపరేటర్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.


## గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**కొత్తపల్లె, జూలై 11,ప్రభాతవార్తః**
గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్‌ఇంచార్జీ లింగస్వామి గౌడ్‌లు అన్నారు. వారు శుక్రవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే అభివృద్ధి పనులకు నాంది పలికిందన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోపు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నేరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత టిడిపికే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ మన్సూర్ బాషా, మల్లారెడ్డి, మహమ్మద్ రఫీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలోకి చేరికలు

– అండగా ఉంటానన్న టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయం, జూలై11, ప్రభాతవార్త;**



మంత్రాలయం మండలకేంద్రంలో పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి వారికి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. యేళ్ల తరబడి వైసీపీ కోసం పనిచేసినప్పటకీ అండదండలు కరువయ్యాయని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధిని చూసి, అలాగే రాఘవేంద్రరెడ్డి తమకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చినందుకు పార్టీలోకి చేరుతున్నట్లు కార్యకర్తలు తెలిపారు. మంత్రాలయం టీడీపీ అధ్యక్షులు వరదరాజులు, నాయకులు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ నక్కి వెంకటేశులు సమక్షంలో గొల్ల రవి, జంగం వీరభద్ర, లక్ష్మన్న, గోవిందు, వడ్డే రవి, వెంటకేష్, బంటకుంట హనుమేష్, విరుపాక్షిగౌడ్, బోంపల్లి నవీన్, గురురాజు పార్టీలో చేరారు.

## పంచాయితీ పురోగతికి అందరు చర్యలు చేపట్టాలి

**చాగలమర్రి, జూలై 11, ప్రభాతవార్తః** ప్రతి గ్రామ పంచాయితీ పురోగతి, అభివృద్ధి సుస్థిరకు ప్రతి ఒక్కరు చర్యలు తతీససుకోవాలని ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్‌కార్యాలయ సమావేశ భవనంలో పంచాయితీ పురోగతి సూచిక వర్షన్2.0 2025-26 ఆర్థిక సంవత ్సరానికి సంబంధించిపంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఎఎన్ఎంలకు మండల లెవెల్ అఫీసర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామపంచాయితీ యొక్క సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలు సాధించే దిశగా 9 టీమ్‌లకు సంబంధించి గ్రామ మండలస్థాయి అభివృద్ధి ప్రగతికి సంబంధించి మొదలైన ప్రత్యేక అంశాలపై శిక్షణనిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ అనురాధ, పిఆర్ఏఈ కొండారెడ్డి,ఏపీఓ కాశీం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, శిక్షకులు సుజాత, కిరణ్, ఎంసివో రాజ్‌కుమార్ వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య విద్యలో అంకితభావం ముఖ్యం



**కర్నూల్ హాస్పిటల్ , జూలై 11, ప్రభాతవార్త:** వైద్య విద్య అన్నది కేవలం చదువుకోవడం మాత్రమే కాదని అంకితభావంతో కూడుకున్నదని వైద్య విద్యలో విద్యతో పాటు ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉన్నదని ప్రజల ఆరోగ్యం పరంగా అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందించి నపుడు వైద్యులను దేవుళ్ళ గా చూస్తారని కావున వైద్య విద్య నేర్పే గురువులకు ఎంతో బాధ్యత వుందని ఉత్తమ డాక్టర్లను సమాజానికి అందించాలని కోరారు. వైద్య విద్యార్థులకు వ హాజరు శాతం చాల ముఖ్యమని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం కర్నూల్ మెడికల్ కాలేజీ సందర్శించిన ఆయన అక్కడ మీకు డాక్టర్ రఘునందన్ తో కలిసి వివిధ విభాగాల అధిపతులు ప్రొఫెసర్స్ తో కాలేజీలోని కాన్ఫరెన్స్ హాల్ యందు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజ్ యందు స్కిల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు వైద్య విద్య ప్రక్షాళనకు, ఆసుపత్రుల అభివృద్ధికి కట్టబడి ఉన్నారని అందుకు తగ్గట్టు గా పూర్తి సహకారం అందిస్తున్నారని ఆరు నెలల కాలంలో రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలను సందర్శించి రివ్యూ చేస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీలో అభివృద్ధికి రీసెర్చ్ కార్యక్రమాలకు ప్రతి మెడికల్ కాలేజీకి కోటి రూపాయలు కేటాయిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కాలేజీలలో అవసర మైన పారామెడికల్ కోర్సులకు ప్రతిపాద నలు పంపాలని వెంటనే అనుమతులు ఇస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని అన్ని మెడికల్ కాలేజీలో విజయవంతంగా నిర్వహించామని, ఈసారి అన్ని మెడికల్ కాలేజీలు అధికారికంగా డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి సీనియర్ వైద్యులకు సన్మానాలను నిర్వహించమన్నారు. రాబోయే కాలంలో వైద్య కళాశాలల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు గేమ్స్ కు అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. మెడికల్ ఎగ్జామ్స్ ను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహిస్తు న్నామని మరింత సమర్థవంతంగా నిర్వహించేందు కు అన్ని సెంటర్లలో ఆన్లైన్ వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. వైద్య కళాశాలలో సమస్యల పరిష్కారం కొరకు ఈఎంఈ హెల్త్ యూనివర్సిటీ సంయుక్తంగా కళాశాలలో రివ్యూ చేయడం ద్వారా అక్కడికక్కడే సమస్యల పరి ష్కారానికి అవకాశం ఏర్పడిందని మొదటగా ఆ కార్యక్రమాన్ని కర్నూల్లోనే శ్రీకారం చుట్టామన్నారు. మెడికల్ కాలేజీలు ఆసుపత్రిలో జరుగుతున్న డెవలప్మెంట్ గురించి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఆసుపత్రి సూపరిండెంట్లు నెలకొకసారి సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేయాలన్నారు. డిపార్ట్మెంట్స్ వారీగా రీసెర్చ్ కార్యక్రమాలపై అప్డేట్స్ ను ఈ పేపర్ ద్వారా ప్రచురణ చేయాలన్నారు. రెండు గంటలపాటు జరిగిన వివిధ విభాగాల అధిపతులు మరియు ప్రొఫెసర్స్ రివ్యూ లో ఆయా విభాగాల వారీగా ప్రజెంటేషన్ చేయగా వారి సమస్యలను వెంటనే వ్రాసుకుని తదనంతరం నిర్వహించిన కాలేజ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో ఆ సమస్యలకు పరిష్కారం గురించి పరిష్కార మార్గాలు సూచించడం జరిగింది. న్యూ లెక్చరర్ గ్యాలరీలో పీజీలు హౌస్ సర్జన్లు వైద్య విద్యార్థులతో వైస్ ఛాన్స్ లర్ ముచ్చటించడం జరిగింది అనంతరం వారి సమస్యల గురించి తెలుసుకొని త్వరలో వీరిని వీలైనన్ని సమస్యలు పరిష్కరిస్తామని తదుపరి సందర్శనలో హాస్టల్స్ సందర్శనని కూడా చూస్తామని తెలిపారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ సూప రిండెంట్ డాక్టర్ నరసింహులు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ హరి చరణ్, డాక్టర్ రేణుక దేవి, డాక్టర్ విజయ ఆనంద్ బాబు, డాక్టర్ సింధియా శుభప్రద, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ శ్రీరాములు, సిడిఎస్ కమిటీ సభ్యులు, ఏపీ ఎమ్ఐ డిసి ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ఈఓపీఆర్‌డీ నాగరాజు బాధ్యతల స్వీకరణ

**హాలహర్వి, జూలై11, ప్రభాతవార్త;**



హాలహర్వి మండల పరిషత్ కార్యాలయ ఈఓపీఆర్డఈగా నాగరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నాగరాజు ఆదోని గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు. నాగరాజుకు పదోన్నతి రావడంతో జిల్లా అధికారులు హాలహర్వి ఈఓపీఆర్డీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు హాలహర్వి ఈఓపీఆర్డీగా నాగరాజు బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులతో గ్రామాలను అభివృద్ధి పరుస్తామని చెప్పారు.

## ట్రాక్టర్‌కిందపడి వ్యక్తి మృతి

**కొలిమిగుండ్ల, జూలై 11, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయపల్లె గ్రామ సమీపంలో ఉన్న తగ్గుమెట్ట వద్ద నాపరాతి గనుల నుండి ట్రాక్టర్‌లో ట్రాక్టర్ డ్రైవర్ అయిన తలారి వీరన్న, లోడింగ్‌కూలి అయిన బండ్ల శ్రీరాములు ఇద్దరు నాపరాతి బండలు లోడుచేసుకొని డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ ట్రాక్టర్‌ను కంట్రోల్ చేసుకోలేక ట్రాక్టర్‌కుదుపునకు ఇంజన్ వెనుక కూర్చున్న బండ్ల శ్రీరాములు కిందపడిపోగా ఆతడిమీద నుండి ట్రాక్టర్ ట్రాలీ టైర్ అతనికాలి నుండిమీద వెళ్లగా కుడికాలి తోడభాగం తీవ్రంగా గాయపడ్డారు. రక్తగాయాలతో ఉన్న బండ్ల శ్రీరాములను వెంటనే తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదుచేసినట్లు సిఐ రమేష్ బాబు తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**- ఎంపీడీఓ వరలక్ష్మి**

**హాలహర్వి, జూలై11, ప్రభాతవార్త;**



తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన హాలహర్విలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్న పైపులైన నిర్మాణం పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని రూ.2 లక్షలతో పైపులైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా పైపులైన్ మరమ్మతులు చేస్తామని తెలిపారు. అలాగే సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

**: టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య**



**హోళగుంద , జూలై 11, ప్రభాతవార్తః**

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ అన్నారు ఈ సందర్భంగా హోళగుంద లోని సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించిన హోళగుంద మండల టిడిపి నాయకులు కార్యకర్తలతో కార్యక్రమం చేపట్టారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ హోళగుంద మండల నాయకులు ప్రజల దగ్గరకు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రజా శ్రేయస్సుకై చేపట్టిన పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించి,వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు గ్రామ ప్రజల సమస్యలను బూత్ ఇంఛార్జీలతో మై టిడిపి యాప్ లో అప్లోడ్ చేయించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో చిన్నహ్యాట శేషగిరి ఎర్రిస్వామి మరియు హోళగుంద మండల టీడీపీ క్లస్టర్, టిడిపి సీనియర్ నాయకులు దుర్గప్ప కాకి సీతయ్య ఎం డి హళ్లి సుధాకర్ బిజీ హళ్లి వీరేంద్ర యూనిట్ ఇంచార్జి లు,బూత్ ఇంచార్జి లు మరియు వివిధ హోదాలలో ఉన్న మండల మరియు ప్రజా ప్రతినిధులు ఐ టి డి పి హనుమంతు శాలి అమానుల్లా వలిభాష సోషల్ మీడియా ప్రతినిధులు మండల టిడిపి సీనియర్ నాయకులు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## ఎల్ఎల్సి పనులను వేగవంతం చేయండి

**: ఎస్ఈ నారాయణ నాయక్**

**హోళగుంద , జూలై 11, ప్రభాతవార్తః**



తుంగభద్ర దిగువ కాలువపై ఎల్ఎల్సి పనులు వేగవంతం చేయాలని ఎస్ ఈ నారాయణ నాయక్ అన్నారు ఈ సందర్భంగా ఎల్ఎల్సి దిగువ కాల్వపై ఆయన పనులను ప్రత్యేకంగా పరిశీలించారు 210 కిలోమీటర్ల నుండి 220 మీటర్ల వరకు జరుగుతున్న పరిశీలించి కాల్వపాలన వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు ఎల్ ఎల్ సి దిగువ కాలువపై ఎల్ఎల్సీ కాలువ పరిధిలోని 210కి.మి నాణ్యతగా చేయాలని తెలిపారు. జూలై 10వ తేదీ గురువారం తుంగభద్ర జలాశయం నుండి దిగువనగల హెచ్.ఎల్.సి మరియు ఎల్ఎల్సీ కాలువకు నీటిని బోర్డు అధికారులు విడుదల చేశారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని కాలువ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని, సంబంధిత పనులపై ఆయా శాఖల అధికారులు కూడా పర్యవేక్షణలో జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్డిఓ సురేష్ పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారి 2 కబీర్

**హోళగుంద , జూలై 11, ప్రభాతవార్తః**



హుళగుంద మండల విద్యాశాఖ అధికారి 2 గా బాధ్యతలు చేపట్టిన కబీర్ హుళగుంద మండల ఎస్ టి యు శాఖ మరియు ఉపాధ్యాయులు సన్మానించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి 2 బాధ్యతలు తీసుకున్న కబీర్ మాట్లాడుతూ మండలంలోని విద్యాపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు తనకు మరింత బాధ్యత పెరిగాయని తమ ఉద్యోగాన్ని అంకితభావంతో పనిచేస్తానని వరు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోతరాజు, దొడ్డ బసప్ప, మారెప్ప, పాండురంగ, ధనుంజయ, శేఖర్‌అప్ప, ఖలందర్, వెంకటేష్, గాదిలింగా, శరణప్ప,ఈరన్న, ఎంఆర్సి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## 16న మండల సర్వసభ్య సమావేశం

**హాలహర్వి, జూలై11, ప్రభాతవార్త;**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 16న ఎంపీపీ నెట్టికంటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వరలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో మండల అభివృద్ధి, తాగునీరు, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా సర్వ సభ్య సమావేశానికి ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

## సుపరిపాలనకు శ్రీకారం.. ఇంటింట ప్రజా సంకల్పం

**ఆస్పరి, జూలై 11,ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన ఆస్పరిలో ఎస్సీ కాలనీలో ఆలూరు నియోజకవర్గ సమన్వయ కర్త ప్రోగ్రామ్ కో-ఆర్డీనేటర్ పూల నాగరాజు, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు, ఎం.పి.బస్తిపా టినాగరాజు సుపరిపాలనకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఆస్పరిలో ప్రతి గడపగడపకు వెళ్ళి చంద్రబాబునాయుడు నాయకత్వంలో టిడిపి పార్టీ ప్రజా శ్రేయస్సుకై చేపట్టిన పథకాలు గురించి వివరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటు అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని, తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికి తల్లి ఖాతాలలో డబ్బులు వేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని భూత్ ఇన్‌చార్జీలతో మైటిడిపి యాప్‌ను అప్లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బిజ్జమ్మ, టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, మాజీ సొసైటి డైరెక్టర్ కృష్ణయాదవ్, చిన్న సంజన్న, టిడిపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన

**తుగ్గలి, జూలై 11,ప్రభాతవార్త:**



రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందనిఆ పార్టీ కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి ననాగేంద్ర అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెండేకల్లు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో బర్మా, వీరేష్, ఓబులప్పలతో కలిసి ఇంటింటికి వెళ్ళి కూటమి పాలన విజయాలు తెలుపడంతో పాటు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుకుంటూ కరపత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా సి.ఎం. చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూచి ఓర్వలేక వైసిపి నాయకులు ఆరాచకాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాఆష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు, ఉపాధ్యాక్షుడు మెంకట్రాముడుచౌదరి, శ్రీనివాసగౌడ్, మాజీ ఎంపిపిలు చంద్రన్న, కొమ్ము వెంకటేష్, సీనియర్ నాయకడు వెంకటస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ రవీంద్ర, వెంకటేష్, మూర్తిరాజు, హారి మామిళ్ళ కుంట బూత్ కన్వీనర్ ఎల్లప్పయాదవ్ పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా పొగాకు అమ్మితే కఠిన చర్యలు

**ఆళ్లగడ్డ, జూలై 11,ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నిషేధిత పదార్థాలు గుట్కా, పొగాకు ఉత్పత్తులను అమ్మినట్లయితే సంబంధిత షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ డిఎస్పీ కొలికపూడి ప్రమోద్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ అదిరాజ్ సింగ్ అదేశాల మేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి స్కూల్ కళాశాలకు 100 మీటర్ల సమీపంలో ఉన్న దుకాణాల్లో బీడీ, సిగరెట్ల అమ్మరాదని పొగాకు అనే మత్తు పదార్థం విద్యార్థుల జీవితాల్లో చేడు వ్యసనాలకు బానిసలుగా మారే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు మంచిమార్గంలో నడవాలంటే పాఠశాలల చుట్టుపక్కల మంచి వాతావరణం ఉండాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు సేవించినా, విక్రయించినా చట్టరీత్యా నేరమని ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు వీటిని నిషేధించాలని ఏవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలి

**నందికొట్కూరు, జూలై 11,ప్రభాతవార్త:**



ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వర్షాబావ పరిస్థితుల్లో రైతులు విత్తనాలు వేశాక ఎరువులు వేసే దశకు చేరుకున్నారని ఇలాంటి సమయంలో యూరియా అందుబాటులో పెట్టేందుకు సంభంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్తానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతు రైతులకు ఎరువుల దుకాణాల దారులు తాము సూచించిన ఎరువును కొంటేనే యూరియా ఇస్తామని నిభంధనలు పెడుతున్నారని దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. సంభంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని యూరియా బ్లాక్‌మార్కెట్‌కు తరలిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని, అన్ని రైతు భరోసా కేంద్రాలలో తగిన మోతాదులో సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఐసా జిల్లా కార్యదర్శి ఎస్.నాగార్జున, రైతు సంఘం నాయకులు చెరుకుచెర్ల గాబ్రియేలు, వేల్పుల ఏసన్న, కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ, బీబీ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## మారుతి ఇస్పాట్ ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళన

**- విధులు బహిష్కరించి ధర్నా - స్థానికులకు న్యాయం చేయాలని డిమాండ్**

**- న్యాయం చేస్తామన్న యాజమాన్యం**




**మంత్రాలయం, జూలై11, ప్రభాతవార్త;** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోన మారుతి ఇస్పాట్ ఫ్యాక్టరీ కార్మికులు శనివారం ఆందోళన చేపట్టారు. స్థానిక కార్మికులకు న్యాయం చేయాలంటూ ఫ్యాక్టరీ ముందు ధర్నా చేశారు. మంత్రాలయం, కౌతాళం, ఎమ్మిగనూరు తదితర మండలాల్లోని టిప్పు సుల్తాన్, మహేష్, యాకోబు, స్వామి, బన్నీ, విన్నిలా, ప్రభాకర్ తదితర సుమారు వందమంది కార్మికులు ఆందోళనబాట పట్టారు. ఫ్యాక్టరీ యాజమాన్యం స్థానిక కార్మికులను అన్యాయంగా తొలగించడం వలన మాకు న్యాయం చేయాలంటూ ఈ ఆందోళన కొనసాగింది. స్థానిక కార్మికులను విధుల నుంచి తొలగించి ఇతర రాష్ట్రాల వారిని విధుల్లో చేర్చుకుంటున్నట్లు కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కార్మికులను నాన్ మేనేజ్‌మెంట్ కింద ఫ్యాక్టరీ యాజమాన్యం అపాయింట్ చేసినట్లు కార్మికులు తెలియజేశారు. మేనేజ్‌మెంట్ కింద అపాయింట్ చేస్తే కార్మికులకు న్యాయం చేసిన వారవుతారన్నారు. కార్మికులు ఫ్యాక్టరీ ముందు ఆందోళన చేస్తున్నట్లు సమాచారం తెలుసుకున్నమాధవరం, మంత్రాలయం ఎస్ఐలు విజయ్‌కుమార్, శివాంజల్‌లు రంగప్రవేశం చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం శ్రీనివాసులు, వైస ప్రెసిడెంట్ సునీసింగ్, రాకేష్‌పాండేతో చర్చలు జరిపారు. ఫ్యాక్టరీ ప్రారంభం చేసే సమయంలో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇస్తామని ఫ్యాక్టరీ యాజమాన్యం హామీ ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు. ఈ హామీలను తుంగలో తొక్కి ఫ్యాక్టరీ యాజమాన్యం స్థానిక కార్మికులను తొలగించి అన్యాయం చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి తెలిపారు. ఎస్ఐలు ఫ్యాక్టరీ యాజమాన్యంతో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. కార్మికులతో ఫ్యాక్టరీ యాజమాన్యం చర్చలు జరుపుతోంది.

## విధుల పట్ల ఇంత నిర్లక్ష్యమా..?

**- అధికారులు లేక నిర్మానుష్యంగా ఉన్న కార్యాలయం**

**రుద్రవరం, జూలై 11, ప్రభాతవార్తః**



మండల కేంద్రంలోని పొదుపు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది శుక్రవారం కార్యాలయానికి రాకపోవడంతో కార్యాలయం నిర్మానుషంగా దర్శనమిచింది. పొదుపు మహిళలు వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు స్థానిక పొదుపు కార్యాలయానికి వచ్చి అధికారులు, ఏవరు లేకపోవడంతో వెనుతిరగాల్సిన దుస్థితి అక్కాచెల్లెమ్మలకు ఏర్పడింది, వివరాలు తెలుసుకునేందుకు మహిళలు అడిగితే ఒకరు బ్యాంకుకు, ఒక గ్రామస్థాయికి మరి కొందరు వివిధ పనులపై అధికారికంగా వెళ్లాలని పొదుపు మహిళలు అరోపిస్తున్నారు. ఇటీవల సంబంధిత ఉన్నతాధికారులు శ్రీనిధి నిధులు అవకతవకలపై అధికారులు విచారించి కార్యాలయంలో విదులు నిర్వహిసుతన్న కొందరికి నోటీసులు ఇచ్చారన్న అరోపణలు వెళ్లువెత్తుతున్నాయి. ఇదే క్రమంలో అధికారులు విధులపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహారించడం ఏమిటని పలువురు మహిళలు అరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రం పొదుపు కార్యాలయంలో సిబ్బంది ఉంటూ పొదుపు మహిళల సమస్యలను పరిష్కరించేందుకు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కూటమి పాలనలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు

**- టిడిపి నాయకులు ముల్లా రజాక్**

**రుద్రవరం, జూలై 11,ప్రభాతవార్తః**



కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని టిడిపి నాయకుడు ముల్లా రజాక్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిలకలూరు గ్రామంలో 169 బూత్ పరిధిలో డోర్ డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు ముల్లా రజాక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అదేశాల మేరకు చిలకలూరు గ్రామంలో డోర్ డోర్ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నామన్నారు. గ్రామంలో ఇప్పటికే ఎమ్మెల్యే సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు ఈడిగ రాముడు, శిరివెళ్ళ ఉశేన్ బాషా,ముల్లా అన్వర్ చాకలి రామగోపాల్, అన్వర్ సాహెబ్, ఆకుల నత్తి బాసు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యువత చేడు ప్రభావానికి అకర్షితులు కాకుండా ఉన్నతంగా ఎదగాలి

**కర్నూలు విద్య, జూలై 11, ప్రభాతవార్తః**



యువత చేడు ప్రభావానికి అకర్షితులు కాకుండా ఉన్నతంగా ఎదగాలని క్లస్టర్ యూనివర్శిటి రిజిష్టారు డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం క్లస్టర్ యూనివర్శిటి సిల్వజూబ్లి కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఆర్థిశాఖశాస్త్ర అధ్యాపకులు డా.జి ఎల్లప్ప అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి యువతి యువకులు ఉన్నతంగా స్థిరపడాలనే ఉద్దేశంతో పెండ్లిని వాయిదా వేస్తున్నారని ఈభావనతో భవిష్యత్తులో జనాభా పెరుగుదల రేటు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రిన్సిపాల్ డా.ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత యువశక్తి తగ్గిపోతుందని దానికి కారణం జనాలరేటు తగ్గిపోవడమే ప్రధాన కారణం అన్నారు. ఈప్రమాదం నుండి గట్టెక్కాలంటే ఇప్పుడున్న దంపతులు ఇద్దరు ముగ్గురు పిల్లలను కని పెంచాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. డా.ఎల్లా కృష్ణ మాట్లాడుతూ 1987 జూలై 11 ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరుకున్న సందర్భంగా నాటి నుంచి ప్రతి సంవత్సరం జూలై 11 ప్రపంచ జనాభా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించామని గెలుపొందిన వారికి డా.కట్టా వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డిలు బహుమతులు అందజేశారు. కళాశాల అధ్యాకులు డా.వి.ఎం రాజశేఖర్, డా.ఎం నాగ్ అరుణ్, డా.మల్లయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో నెల్లూరు జిల్లా జడ్జి

**మంత్రాలయం, జూలై11, ప్రభాతవార్త;**



మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామివారిని దర్శించుకునేందుకు నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు జడ్జి జింకరెడ్డి శేఖర్ గురువారం రాత్రి మంత్రాలయంకు వచ్చారు. శుక్రవారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మ, శ్రీరాఘవేంద్రస్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ సరపంచ్ తెల్లబండ్ల భీమయ్య, గంగపుత్ర సంఘం అధ్యక్షులు వాంతయ్య జడ్జికి శాలువా కప్పి రాఘవేంద్రస్వామి చిత్రపటాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు పుట్టా శివ, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

## శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నందికొట్కూరు, జూలై 11,ప్రభాతవార్త:**



పట్టణంలోని శ్రీఉమారామలింగేశ్వస్వామి ఆలయంలో ఆషాడమాసం శుక్రవారం సంధర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలతో పాటు పంచామృతాభిషేకం, కుంకుమార్చన, సాయంత్రం అమ్మవారికి శాఖాంబరి అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకొని తరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, జులై11, ప్రభాతవార్త:**

లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.


## అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జులై11, ప్రభాతవార్త:**

లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు,పుష్పాలంకరణ,కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చక స్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## గులాబి రంగు పురుగు పట్ల పత్తి రైతులు జాగ్రత్తలు అవసరం

**గోనెగండ్ల, జూలై11, ప్రభాతవార్త :**



బావులు బోర్ల దగ్గర సాగుచేసిన పత్తి పంటకు గులాబి రంగు పురుగు సోకింది దీంతో పత్తి రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ,ఏవో హేమలత కోరారు.శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాలలోని పత్తి పొలాలో వారు పర్యటించారు.పత్తికి ప్రస్తుతం సోకుతున్న చీడపీడలను గుర్తించారు.వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎక్కువగా పత్తి పంటను రైతులు సాగు చేశారు.అయితే పత్తి పంటకు ప్రస్తుతం గులాబి రంగు పురుగు సోకింది.దీంతో పంట దిగుబడి తగ్గిపోయో ప్రమాదం ఉంది కావున రైతులు ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలి,వ్యవసాయశాఖ అధికారుల సలహాలు పాటించాలని కోరారు.అలాగే ముందస్తు గులాబి రంగు పురుగును గుర్తించడానికి ఎకరంకు 8 లింగాకర్షన బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు.వేపనూనె 10000పీపీఎం 1మిల్లీ లీటరు,లేదా 1500 పీపీఎం 5 మిల్లీ లీటరు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.తరువాత ఫైరిడోనిల్ అనే పురుగు మందును 2మిల్లీ లీటర్లును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.ఏమాత్రం అలస్యం చేసినా గులాబి రంగు పురుగును నియంత్రించడం కష్టంగా మారుతుందని వారు తెలిపారు.కావున పత్తి రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలను పాటించాలని కోరారు.

# ఐదవ తరగతి అడ్మిషన్ల కేటాయింపు ఐనవారికేనా..!?

## : గురుకులం సీట్ల పంపకాల్లో ఇది ఏమైన లోగుట్టా..?

**మహాత్మ జ్యోతిభాపూలే ఏపి బి.సి.డబ్ల్యు వసతి పాఠశాల ఐదవ తరగతి అడ్మిషన్ల కేటాయింపు ఐనవారికేనా దేవరా..? గురుకులం సీట్ల పంపకాల్లో ఇది ఏమైన లోగుట్టా...?మంత్రమా..? అన్న సందేహాలు ఉత్పన్నమవుతున్నాయి.ఏపి ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై పత్రిక ప్రకటనలు జారి చేసి ప్రతిష్టాత్మకంగా పరిక్షలు నిర్వహించి ఉత్తీర్ణత పొందిన వారికి పాఠశాలల్లో సీట్ల కేటాయింపులు జరిపిన సంగతి పాఠకులకు విధితమే.ఈక్రమంలోనే మూడు ధఫాలుగా విధ్యార్థుల చేరికలు ముగిసినట్లు సమాచారం.ఉత్తీర్ణత పొందిన వారు సుండిపెంట పాఠశాల నుండి సమాచారం తెలుసుకోని స్పదించి చేరికలకు వచ్చిన వారేందరున్నారో..? పాఠశాల సమాచారంకు స్పందించని వారు ఎంత మంది ఉన్నారో..? చేరికల్లో ఎంత మంది పాల్గొన్నారో అన్నది కూడా ప్రశ్నర్ధకంగా ఉన్నట్లు సమాచారం.**



**శ్రీశైలంప్రాజెక్టు, జులై11, ప్రభాతవార్త**

నంద్యాల జిల్లాలో గల రెండు బిసి గురుకుల పాఠశాలలో చేరికలకు విధ్యార్థులు అసక్తి కనబరచుచుండడం సర్వసాధరణం. ఈ పాఠశాలల్లో విధ్యార్థుల చేరికలకు పెద్ద ఎత్తున పోటి ఉంటుండడంతో అమేరకు ప్రముఖుల నుండి సిఫారస్సు లేఖలు కూడా పాఠశాల ప్రదానాచార్యుల వారికి వస్తుంటాయి.అ మేరకు సీట్ల సర్దుబాటు చేస్తుండడం గమనార్హ్వం.అయితే ఈ ఏడాది ఏవరి ఉపాయం పన్నారన్నది ప్రక్కన బెడితే సీట్ల పంపకానికి సరిక్రోత్త విధానానికి రూపకల్పన చేసి లోగుట్టు మర్మం..? బయటికి పోక్కకుండా సీట్ల కేటాయింపులపై ఎటువంటి పబ్లిక్ నోటిఫికేషన్ లేకుండా..? పరిక్షలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఈ విషయం గురుకులం ప్రిన్సిపల్ సేక్రటరి వారికి సమాచారం ఉందో..? లేదో..? ప్రశ్నర్ధాకం. అదే విదంగా గురుకులం సోసైటి నుండి ఈ విధంగా పరిక్షలు నిర్వహించమని ఏమైన లేఖలు పంపించారా...?అనేది కూడా వెలుగు చూడాల్సి ఉంది.ఇందులో జిల్లా ఉన్నాతాధికారులకు అసలు విషయం తెలియపరిచారో...?లేదో కాని వారి నుండి అనుమతులు పొంది పరిక్షలు జరిపి మమా అనిపించుకొని సిఫారస్ లేఖలకు...?తమకు అనుకూలమైన...? వారికి కేటాయింపులు జరిపే ప్రయత్నం చేస్తునట్లు గుసగుసలు వినబడుచున్నాయి.ప్రశ్ననాదే...?జవాబు నాదే...?పరిక్షల నిర్వహాణా కూడా నా వద్దే...? అన్నంతంగా పథకం రచిచించారన్నట్లుగా విధ్యార్థుల తల్లితండ్రుల్లో ఆందోళనలు మొదలైనట్లు విశ్వసనీయ సమాచారం.ఇదే జరిగితే కూటమి ప్రభుత్వ పారదర్శకతకు,జవాబుదారితనంకు మచ్చ వచ్చినట్లైయితదేమో...?ఈ విధానంకు సిద్దం అవుతున్న గురుకుల విధ్యాలయాల తీరుపై సంబందితశాఖ ఉన్నాతాధికారులు,ఒకింత జిల్లా ఉన్నాతాధికారులు చోరవ చూపి మిగులు సీట్ల కేటాయింపుల్లో పేద,బలహీన వర్గాల విధ్యార్థులను ప్రోత్సహిస్తూ కల్పించే విధంగా నిర్ణయాలు ఉంటే బాగుటుందేమో నని విధ్యార్థుల తల్లితండ్రుల అబిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**గురుకులం ప్రిన్సిపల్ సేక్రటరి వివరణ:** విధ్యార్థులకు ఈ నెలలో జరపతల పెట్టుతున్న పరీక్షల నిర్వహాణాపై సమాచారం తెలుసుకునేందుకు,వివరణ కొరేందుకు చరవాణి ద్వారా ప్రభాతవార్త ప్రయత్నించగా ఎటువంటి స్పందన లేదు.

**సుండిపెంట ప్రధానాచార్యుల వివరణ:** ఐదవ తరగతి ప్రవేశం కొరే విధ్యార్థులకు ఈ నెలలో నేరవాడా స్కూల్లో పరిక్షలు నిర్వహిస్తున్నామని నిర్ణయించిన తేదిల్లో హాజరుకావలని సుండిపెంట ప్రధానాచార్యులు ప్రబాతవార్తకు చరవాణి ద్వార తెలుపుతూ స్పష్టం చేసారు.

**నెరవాడ బిసి గురుకుల పాఠశాల ప్రధానాచార్యుల వివరణ:** పరిక్షల నిర్వహణపై వివరణ కొరేందుకు ప్రబాతవార్త చరవాణి ద్వారా వివరణ కొరగా ఆ విషయంపై ఇంకా ఫైనల్ కాలేదు అన్నారు.అదే విధంగా జేసిని కలసి పరిస్థితిని వివరించేందుకు రావడం జరిగిందని తెలిపారు.ఈ విషయంపై గురుకులం సెక్రటరి వారికి కూడా తెలియపరచడం జరుగుతుందని వివరించారు.

# కుక్కలు బాబోయ్.. కుక్కలు..!

- విచక్షణారహితంగా కరిచి ప్రాణాలు తీస్తున్న వీధి కుక్కలు
- కైపలో వీధి కుక్కలదాడిలో చిన్నారి మృతి
- కుక్కల బెడదతో హడలెత్తిపోతున్న జనాలు





**బనగానపల్లె, జూలై 11,ప్రభాతవార్తః**

గ్రామాల్లో వీధి కుక్కలు అడ్డు అదుపులేకుండా స్వైర్య విహారం చేస్తు కనబడిన పిల్లలను, పెద్దవారిని కరుస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. కుక్కడ బెడదను అరికట్టాల్సిన అధికారులు తమకేమిపట్టనట్లు ఉండడంతో కుక్కల బెడదతో గ్రామస్తులు హడలిపోతున్నారు. శుక్రవారంబనగానపల్లె మండలం కైప గ్రామంలో వీధి కుక్కల దాడిలో మధుప్రియ అనే నాలుగు సంవత్సరాల పాప మృతిచెందడంతో కైప గ్రామంలో విషాధం అలుముకుంది. స్తానికులు తెలిపిన వివరాల మేరకు ఎస్సీ కాలనీకిచెందిన జయరాముడు, రామేశ్వరీ దంపతుల కుమార్తె మధు ప్రియ ఇంటి ముందు అడుకుంటుండగా వీధి కుక్కలు ఆరస్తు అటువైపు వస్తుండడంతో భయపడిపోయిన చిన్నారి పరిగెత్తబోయి రోడ్డుపై కింపడింది దీంతో చిన్నారి బాలికపై కుక్కలు దాడిచేసి కరుస్తుండడం గమనించిన కాలనీ వాసులు కుక్కలను తరిమివేశారు. అప్పటికే తీవ్రంగా గాయపడినచిన్నారి బాలిక మధు ప్రియను తల్లిదండ్రులు హుటాహుటిన ఆటోలో ఎక్కించుకొని చికిత్స నిమిత్తం బనగానపల్లె ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. బాలికను పరిశీలించిన వైద్యులు అప్పటికే బాలిక మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. గ్రామంలో ప్రతి వీధిలో వీధి కుక్కలు స్వైర్యవిహారం చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. గతంలో కూడ కుక్కలు పలువురిపై దాడిచేసి గాయపరచడం జరిగిందని అధికారులు చర్యలు తీసుకొని కుక్కలను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

చిన్నారి బాలిక మధు ప్రియ కుటుంబాన్ని పరామర్శించి డోన్ ఆర్డీఓః కైప గ్రామంలో వీధి కుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న డోన్ ఆర్డీఓ నరసింహులు నరసింహులు గ్రామానికి చేరుకొని బాలిక మృతదేహాన్ని పరిశీలించి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. గ్రామంలో వీధి కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్‌ను అదేశించారు. జరిగిన సంఘటనపై కలెక్టర్‌కు నివేదిక పంపుతామని ఆర్డీఓ పేర్కొన్నారు. ప్రధాన రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని ఆర్అండ్‌బి ఈఈ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ నాగరాజు, గ్రామ పంచాయితీ ఈవో బొమ్మిరెడ్డి సతీష్‌కుమార్‌రెడ్డి, విఆర్ఓ వెంకటేశ్వర్‌రెడ్డి, పంచాయితీ సెక్రెటరీ మనోజ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కె లక్ష్మమ్మ, గ్రామపెద్దలు ఎం రామోహన్‌రెడ్డి, ఎం రఘునాథ్‌రెడ్డి, గ్రామ ప్రజలు ఎస్సీకాలనీ వాసులు



## నగర సమగ్రాభివృద్ధికి కృషి..

**: నగరపాలక నూతన కమిషనర్ పి.విశ్వనాథ**



**కర్నూలు జూలై 11,ప్రభాతవార్త:**

శుక్రవారం నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని నగరపాలక సంస్థ నూతన కమిషనర్ పి.విశ్వనాథ అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో ఆయన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, రహదారుల విస్తరణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, అన్యాక్రాంతమైన పార్కు స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పాలన సాగిస్తామన్నారు. కాగా కమిషనర్‌కు అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జి ఎస్ఈ శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి, ఎంపీలను కలిసిన కమిషనర్





**కర్నూలు జూలై 11,ప్రభాతవార్త:**

శుక్రవారం నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా నియమితులైన పి.విశ్వనాథ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం నగర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

## కర్నూలు.మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీ



**కర్నూలు, జూలై 11, ప్రభాతవార్త ప్రతినిధి:**

సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి గారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మరియు కర్నూలు బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి శుక్రవారం మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కర్నూలు న్యాయ సేవా సదన్ జిల్లా కోర్ట్ ప్రాంగణం నుండి కొండారెడ్డి బురుజు వరకు సాగింది. జడ్జి మాట్లాడుతు ప్రజలకు మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు. ఈ మీడియేషన్ ను ఉపయోగించుకుని ప్రజలు తమ కేసులను త్వరగా పరిష్కరించు కోవడానికి వీలవుతుందని తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, శిక్షణ పొందిన మీడియేషన్ న్యాయవాదులు నాగశేషయ్య, యూ.వి.లక్ష్మి, ఎస్సీ ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.శ్రీహరి మరియు న్యాయవాదులు, ట్రైని న్యాయవాదులు, ప్యారా లీగల్ వాలంటీర్స్ మరియు పోలీసులు పాల్గొన్నారు.

## యూరియా కొరకు రైతులు రాకండి

**వ్యవసాయ అధికారి**



**ఎమ్మిగనూరు. జూలై 11 ప్రభాతవార్త :**

ఏమ్మిగనూరు మండలం పరిధిలోని రైతులకు ముఖ్యం గా యూరియా కొరకు ఎవరు కూడా ఎమ్మిగనూరు లోని డీసిఎంస్ రాకుండా ఉండా లని వ్యవసాయ అధికారి పత్రిక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మీ గ్రామాలలో ఉండే 21గ్రామ రైతు సేవ కేంద్రాలలో రైతుల సరిపోయే యూరియా నిల్వా చేయడం జరుగుతుందని కాబట్టి, గ్రామాల్లో ఉండే రైతులు రైతు సేవ కేంద్రాలలో మాత్రమే యూరియా తీసుకోవాలని రైతులను కోరారు. ముఖ్యంగా రైతులకు తెలియజేడమేమనగా అవసరం మేరకు మాత్రమే యూరియా తీసుకోవాలి అలా కాకుండా ముందస్తుగా యూరియా నిల్వ చేస్తున్నారు కాబట్టి రైతులు ఎవరు కూడ ఆందోళన చెందకుండా రైతులందరు కూడ మీ గ్రామాలలో లోనే యూరియాను అందుబాటులో ఉండేవిధంగా చూస్తామున్నారు.

# ప్రజా పోరాటాలే.. సిపిఐ ఆ జెండా..!

**: అభివృద్ధిని వదిలేసి రాజకీయ ప్రయోజనాలకే పాలకుల పోరాటం..**

**: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శ..**




**ఆలూరు, జూలై 11,ప్రభాతవార్త:**

ఆలూరు నియోజకవర్గంలో జరిగిన సిపిఐ 12వ మహాసభలో భాగంగా నిర్వహించిన బాహిరంగ సభలో ప్రసంగించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ, ప్రజల ప్రాథమిక అవసరాలు పక్కన పెట్టి పాలకులు రాజకీయ లబ్ధికే పరిమిత మవుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఆలూరు నియోజకవర్గంలో ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు వేదవతి, నగరడం రిజర్వాయర్, గుండ్రేవుల, తదితర ప్రాజెక్టులు పూర్తి కాలేదని, ప్రజలు త్రాగునీరు, సాగునీరు కొరతతో ఇబ్బందులు పడుతుంటే పాలకుల దృష్టి వాటిపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వర్షానికే మాడుగుల మారుతున్న రోడ్ల స్థితి దారుణంగా మారిందని, ఇవి శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితమై, అమలులో తీవ్ర లోపాలు ఉన్నాయని విమర్శించారు. జింకల పార్క్ వంటి అవసరమైన వన్యప్రాణి ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం విస్మరిస్తోందని అన్నారు. ఒకవైపు ప్రజలు సమస్యలతో అలమటిస్తుంటే, టీడీపీలో మాత్రం నాయకులు పరస్పర కుమ్ములాటలతో మునిగిపోయారని, అధికారపక్షం కూడా అనేక సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని వ్యాఖ్యానించారు. కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీలకు కొమ్ముకాస్తున్న బిజెపి సర్కార్ వ్యవరిస్తుందని ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతోందని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష పార్టీలు మాత్రమే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్నాయని స్పష్టం చేశారు. రైతును రక్షించాల్సిన పాలకులు రాజకీయ లబ్ధికే పరిమితం – సిపిఐ రైతుసంఘం నేతలు..ఆలూరు నియోజకవర్గంలో జరిగిన సిపిఐ 12వ మహాసభ బాహిరంగ సభలో సిపిఐ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ, వ్యవసాయం వాణిజ్యానికి వదిలేయడంతో రైతుల భవిష్యత్తు చీకటిలో మునిగిపోయిందన్నారు. పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్న రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించడంతో మాత్రమే కాకుండా వాటి అమలులో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఎరువులు, విత్తనాలు, సాగునీరు అందక, పంటలు నష్టపోవడం, రుణ భారం పెరగడం వల్ల గ్రామీణ రైతుల ఆత్మస్థైర్యం క్రమంగా క్షీణిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో పంటకు పెట్టుబడులు పెరుగుతున్నా దిగుబడి లేకపోవడం, మార్కెట్‌లో ధరలు పడిపోవడం వల్ల రైతులు జీవితాన్ని తాకట్టు పెట్టే పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. అయినా ప్రభుత్వాలు రైతుల పక్షాన నిలబడకుండా కార్పొరేట్ కంపెనీలకు మద్దతు ఇస్తుండడం బాధాకరమన్నారు. బీజేపీ ప్రభుత్వం అంబానీ, అదానీల ప్రయోజనాల కోసం వ్యవసాయ రంగాన్ని ప్రైవేట్ చేతుల్లోకి దూర్చే కుట్రలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతు సంఘాలు మేధోపోరాటం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని, రైతులకు అండగా నిలిచి ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖరు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్, జిల్లా నాయకుడు నబి రసూల్, సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, దేవనకొండ మండల కార్యదర్శి నరసరావు, సిపిఐ నాయకులు కారెన్న, నాగేంద్రయ్య, విరుపాక్షి, బసాపురం గోపాలు, ఆదోని వీరేష్, హులగుంద మండలం కార్యదర్శి మారెప్ప, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి సిద్దిలింగ, ఎస్ ఎస్ భాష తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు నగర అభివృద్ధి కి కృషి చేస్తున్నాం : మంత్రి టి.జి.భరత్

**కర్నూలు ,జూలై 11 ప్రభాతవార్త:**

కర్నూల్ నగర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నాం అని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 45వ వార్డు అశోక్ నగర్ నందు పలు కాలనీల కు చెందిన అభివృద్ధి పనులకు మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించి పైలాన్ ను ఆవిష్కరించారు.మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు 75.70 లక్షలు వెచ్చించి శ్రీనగర్( రూ49 లక్షలు ), అశోక్ నగర్(రూ17 లక్షలు )లలో మురుగు నీటి కాలువలు అభివృద్ధి చేయుటకు మరియు శ్రీకృష్ణ కాలనీ(రూ9.70 లక్షలు) యందు రోడ్డు ఎత్తు



పెంచడానికి ఈ నిధులు వినియోగించడానికి అనుమతులు ఇచ్చామని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ ను మూడు నెలల లోపల తీసుకున్న పనులు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు.స్థానిక ప్రజలు మురళి , ప్రసాద్ తదితరులు స్థానిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని రాగా సమస్యలు అన్నియు తీర్చడానికి మరియు నగర అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని మంత్రి ఈ సందర్భంగా వారికి తెలియజేశారు.ఈ అభివృద్ధి పనుల పూజా కార్యక్రమంలో ఇన్చార్జ్ సూపర్డెంట్ ఇంజనీర్ శేషసాయి,డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి,45 వార్డు కార్పొరేటర్ మాణక్యమ్మ , ప్రసాద్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సంబంధించిన 700 టిక్కిల జొన్నలు మాయం

- లబోదిబోమంటున్న రైతులు
- 3500 టిక్కీల జొన్నలు దించింతే 2800 టీక్కీల జొన్నలే ఉన్నాయంటున్న అధికారులు
- మే నెలలో జొన్నలు దించినా నేటి వరకు అన్‌లైన్‌లో ఎక్కించలేదంటున్న రైతన్నలు

**నంద్యాల, జూలై 11,ప్రభాతవార్త ప్రతినిధిః**

అరుగాలం శ్రమించి ఎండనక, వాననక కష్టపడిన జొన్నలు ప్రభుత్వ గోడౌన్లలో పెట్టిన రైతులకు 700 టిక్కిలుజొన్నలు మాయం అయ్యాయని తెలుసుకొని కంటతడిపెడుతున్నారు. కూటమి ప్రభుత్వం జొన్నల రైతులను అదుకునేందుకు క్వింటాలుకు 3371 రూపాయల మద్దతు ధర ప్రకటించడంతో రైతన్నలు ఎంతో సంతోపడ్డారు. పండించిన జొన్నలు ఆనందంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన గోడౌన్లలతో దించి తమ జొన్నలు అన్‌లైన్‌లో ఎక్కిస్తే డబ్బులు వస్తాయని రైతులు ఎంతో సంతోషించారు. జొన్న పంట అధికంగా పండడంతో అన్ని ప్రాంతాలకు చెందిన రైతులు నంద్యాల, గోస్పాడు, ఆళ్లగడ్డ ప్రాంతాల్లో మార్క్‌ఫెడ్అధికారుల అదేశాల మేరకు అయా గోడౌన్లలో కోనాల టీక్కులను తరలించారు. ప్రభుత్వం జూన్30 అన్‌లైన్‌నిలుపుదల చేయడంతో కొందరు రైతులకు సంబంధించిన జొన్నలు ఇంకా అయా గోడౌన్‌లలో ఉండడంతో కొందరు రైతులు తమ జొన్నలు అన్‌లైన్‌లో ఎక్కించకపోగా తమ జొన్నలు తక్కువగా ఉన్నాయని అధికారులు సిబ్బంది చెప్పడంతో రైతులు గగ్గొలు పెడుతున్న సంఘటన నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలో చోటుచేసుకుంది. రాజకీయ నాయకులు అధికారుల వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో కొందరు రైతులు కెఎస్‌కె న్యూస్ ప్రతినిధి దృష్టికి తీసుకువచ్చి వారి వద్ద ఉన్న అధారాలు అందించారు. వివరాల్లోకి వెళ్లితే గోస్పాడ మండలంలోని గోసుపాడు, పసురపాడు గ్రామాలకుచెందిన దాదాపు 30 నుంచి 35 మంది రైతులు యాళ్లూరు సొసైటి ద్వారా 8 లారీల్లో 3500 టీక్కిల జొన్నలు దీబగుంట్లతోని పివిఎస్‌ఆర్ గోడౌన్, ఆళ్లగడ్డలోని మార్కెట్‌యార్డు కమిటీ సిడబ్ల్యుసి గోడౌన్లలో 3500 టీక్కుల జొన్నలు మే 8, 9, 10., 11 తేదిల్లో అయాగోడౌన్‌లలో దించి టీప్పు సీట్లు, వేబిల్లులు తీసుకున్నారు. రైతులు మే నెలలో జొన్నలు దించినా ఇప్పటివరకు ఎక్కించకపోగా 7 లక్షల విలువ చేసే 700 టీక్కిలు కనబడకపోవడం విశేషం. అధికారులు ఇప్పటికైనా అయా గోడౌన్‌లలో తనిఖీలు నిర్వహించి 3500 టీక్కీల జొన్నలకు ప్రభుత్వం అన్‌లైన్‌లో ఎక్కించిన వెంటనే రైతులకు డబ్బులిచ్చి అదుకోవాలని రైతులు కోరుతున్నారు. రైతులు అయా గోడౌన్‌లలో యాళ్లూరు సొసైటి ద్వారా దించిన టీప్పు సీట్లు , వే బిల్లులు మీరే చూడండి, రైతులను అదుకోండి. జొన్నలు మాయం అయి ఉంటే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటే మరోసారి ఇలాంటివి పునరావృతం కావు.

# మార్కెట్ అభివృద్ధికి కృషి చేద్దాం-ఎమ్మెల్యే

**నందికొట్కూరు,జూలై 11,ప్రభాతవార్త:**

పట్టణంలోని మార్కెట్‌యార్డును అన్ని విధాల అభివృద్ధికి కృషి చేద్దామని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం మార్కెట్ యార్డు కార్యాలయంలో తొలిసారిగా మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన పాలక వర్గం సర్వభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దాదాపు రూ.60 లక్షలతో చేపట్టిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణపు పనులు నిలిచి పోయాయని త్వరలోనే పనులు చేపట్టి పూర్తి చేస్తామని, గిడ్డంగుల మరమ్మత్తులతో పాటు అదనంగా మరో రెండు గిడ్డంగులు చేపడుతామని, అంతేకాక ఏసి గిడ్డంగుల ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. నందికొట్కూరు మార్కెట్ యార్డులో ఉల్లి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అన్ని విధాల మేలు జరిగేందకు చర్యలు తీసుకుంటామన్నారు.



ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుధాకర్‌యాదవ్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరం ఎత్తిపోతల పథకానికి జలకళ



**కొత్తపల్లె, జూలై 11, ప్రభాతవార్తః**

శ్రీశైల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో ఈ ఏడాది ముందుగానే జూలై మాసంలోనే ముసలమడుగు గ్రామంలోని సంగమేశ్వరం ఎత్తిపోతల పథకానికి జలకళ సంతరించుకుంది. కాల్వలో నిండికుండలా నీరుచేరింది. గత నెల కురిసిన వర్షానికి ఆయకట్టు రైతులు వివిధ పంటలు సాగుచేశారు. ముందుగానే ఈ ఏడాది కృష్ణాజలాలు ఎత్తిపోతల పథకం వద్దకుచేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని ఎత్తిపోతల పతకం ద్వారా త్వరగా నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. భారీగాచేరిన గుర్రపు డెక్కః కృష్ణా జలాల తీరం నుండి భారీగా గుర్రపుడెక్క తరలివస్తుంది. ఎత్తిపోతల కాల్వ వెంట భారీగా గుర్రపుడెక్క చేరింది. పంపులకు కొంత దూరంలో జాలర్ ఏర్పాటు చేయడంతో గుర్రపుడెక్క అక్కడే అగిపోయింది. పంపు మోటర్లకు అంతరాయం ఏర్పడేదని రైతులు చెబుతున్నారు.

## నీలిషికారి పేటలో భారీగా నాటుసారా ఊట ధ్వంసం

**నందికొట్కూరు,జూలై 11,ప్రభాతవార్త:**

కర్నూలు ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు స్తానిక ఎక్సైజ్ సి.ఐ.రామాంజనేయులు ఆధ్వర్యంలో నీలిషికారి పేటలో దాడులు నిర్వహించి దాదాపు 90లీటర్ల నాటుసారా తయారికి సిద్దంగా ఉన్న బెల్లం ఊటను ధ్వంసం చేశారు.శుక్రవారం జరిగిన ఈ దాడులలో షికారి సుగుణ ఇంటిలో తయారి చేయడానికి సిద్దంగా ఉన్న బెల్లం ఊటను ధ్వంసం ధ్వంసం చేసి ఆమెను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారని సి.ఐ. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జఫరుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రసన్నకుమార్‌రెడ్డి అరెస్టు చేయాలి

**– ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన టీడీపీ నాయకురాలు వైకుంఠం జ్యోతి**



**ఆలూరు, జూలై11, ప్రభాతవార్త;** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయని, వెంటనే ప్రసన్నకుమార్‌రెడ్డిని అరెస్టు చేయాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి అన్నారు. శుక్రవారం ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవిశంకర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ప్రసన్నకుమార్ చేసిన వ్యాఖ్యల వల్ల రాష్ట్రంలోని మహిళల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృత్తం కాకుండా పోలీసుశాఖ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎల్ఎల్‌సీ దిగువ కాలువకు నీరు విడుదల



**హాలహర్వి, జూలై11, ప్రభాతవార్త;**

కర్నూలు పశ్చిమ ప్రాంతాలకు తాగు, సాగునీరు అందించే జీవనాడి తుంగభద్ర జలాశయం నుంచి దగువ కాలువ (ఎల్ఎల్‌సీ) కాలువకు టీబీ డ్యాం అధికారులు గురువారం నీరు విడుదల చేశారు. జలాశయం వద్ద ప్రత్యేక పూజలు చేసి దిగువ కాలువకు 500 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. డ్యాం నుంచి విడుదల చేసిన నీరు నాలుగు రోజుల్లో ఆంధ్ర సరిహద్దుకు చేరుకుంటాయని డ్యాం అధికారులు తెలిపారు. ప్రస్తుతం డ్యాంలో 76 టీఎంసీలు నీరు నిల్వ ఉందని డ్యాం అధికారులు తెలిపారు.